ఇండోచైనాలో ఇతర దేశాల జోక్యం అవసరం: సేనాని నవార్ ప్రకటన
2—వ పేజీ

ఆంధ్రపత్రిక

కాంగ్రెస్‌లో ద్వితీయశ్రేణి నాయకత్వం: పటుమట సభలో గోపాలరెడ్డి ఉద్బోధ
4—వ పేజీ

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 41. సంచిక 38 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 10-5-1954 Reg. No.M. 1118 4 పేజీలు వెల 1 అణా.

ఇండోచైనా సమస్యపై జెనీవాలో తొమ్మిదిరాజ్యాల చర్చ ప్రారంభం

రెండు మహా గ్రామాలకు ఫ్రెంచి దాస్యవిముక్తి

—పోలీస్ బలాల ఉపసంహారం

న్యూఢిల్లీ, మే 8 ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం ఇవ్వాళ మాహేకి చెందిన రెండు గ్రామాలను విడనాడింది ఆ గ్రామాలలోగల తమ పోలీసులు 27 మందిని మాహేకి రప్పించుకొంది

ఫ్రెంచిఇండియా పోలీసు నాయకుడు వి. ఎస్ పురుషోత్తమన్ నాయకత్వాన ప్రజలు స్వాతంత్ర్యం ప్రకటించి, ప్రభుత్వ కచేరీలపైనా, ఇళ్ళపైనా భారత జెండాలు ఎగురవేశారు నిన్న ఉద్యమబాలంటీర్లు, ప్రజలు 5000 పైచిలుకుమంది భారత త్రివర్ణపతాకాలు పుచ్చుకొని హైహింద్, సెహ్రూ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ పెద్ద వూరేగింపు జరిపారు అనంతరం జరిగిన బహిరంగసభలో, డైనందిన పరిపాలనా నిర్వహణ నిమిత్తం మాహే డిప్యూటీ మేయరు వి. ఎస్. పురుషోత్తమన్ అధిపత్యాన ఒక పంచాయతీని ఎన్నుకొన్నారు ఈ గ్రామాలలోని ఫ్రెంచిపోలీసులను భారతపోలీసులు తోడువుండి మాహేకి చేర్చారు. ఇట్లా వీరిని భారతప్రాంతం గుండా మాహేకా నివ్వవలసిందని ఫ్రెంచిండియా ప్రభుత్వం కోరగా భారత ప్రభుత్వం అనుమతించింది. 30 వేల జనాభాగల యీ గ్రామాలు నిముక్తిపొందటంతో, పశ్చిమకోస్తాలో ఇక ఫ్రెంచివారికి మిగిలింది మాహే రేవుపట్నం మాత్రమే. అక్కడకూడా ప్రజాందోళన ప్రబలమయింది.

ఈ విధంగా పరిపాలనా బాధ్యతను కదులుకొని, పోలీసులను తరలించుకుపోవటం ఫ్రెంచివారి పరిస్థితి ఈ ప్రాంతాలలో ఎట్లా వున్నదో స్పష్టంగా చెల్లడిస్తున్నదనీ, మిగతా ప్రాంతాల నుంచి కూడా మర్యాదగా ఇట్లా గ ఫ్రెంచివారు తప్పుకోవటం ఉచితమనీ జాతీయవాదు లంటున్నారు.

పుదుచ్చేరికి ఉత్తరాన 8 మైళ్లలో గల అలంగప్పం గ్రామంలోని సమీపాన వెయ్యి మంది ప్రజలుకూడా గత బుధవారంనాడు స్వాతంత్ర్యం ప్రకటించి పంచాయతీ ద్వారా పరిపాలన జరుపుకొంటున్నారు

సమరస పరిష్కార సావకాశం

భారత జేశంలో ఫ్రెంచి రాయబారి ఈ రాత్రి బొంబాయిలో, పారిస్ వెళ్లేముందు, పత్రికల వారితో ప్రసంగిస్తూ పుదుచ్చేరి భవిష్యత్తు విషయమై ఇండియా ఫ్రాన్సులు సమరస పరిష్కారానికి రాగల సూచనలు బహుళంగా వున్నాయనీ, ఈ సమస్య పూర్తిగా పరిష్కారమైపోతుందని తాను ఆశిస్తున్నామనీ అన్నారు. శాశ్వత పరిష్కారమార్గం అన్వేషించటానికి ఉభయ ప్రభుత్వాలు కూడా సంప్రతింపులకు సమ్మతిస్తేనే తమ ఆశకు ఆధారమన్నారు. ఇండియా ఫ్రాన్సులకు పారిసులో జరుగనున్న సంప్రతింపులలో పాల్గొనే నిమిత్తం ఈయన పారిస్ వెళ్ళారు.

మరి రెండుగ్రామాల స్వాతంత్ర్య ప్రకటన

పుదుచ్చేరి, మే 9: విల్లియనూర్ కమ్యూన్‌కు చెందిన శంకరన్ పేట, మూలపుప్పం గ్రామాలు రెండూనిన్న సాయంత్రం స్వాతంత్ర్యం ప్రకటించాయి. ఫ్రెంచి ఇండియా సోషలిస్టు నాయకుడు ఎడ్వర్డ్ గుబేర్ మరిదరు ప్రముఖులతో ఆ గ్రామాల కు వెళ్లి జాతీయజెండాలు ఎగరవేశారు ప్రజలుబాయకులకు ఘనమైన స్వాగతమిచ్చారు. నాయకులు సభ జరిపి, ప్రజలు తమ ప్రధాన లక్ష్యం సాధించేవరకూ ఫ్రెంచి సామ్రాజ్యతత్వంపై పోరాటం కొనసాగించాలని ఉద్బోధించారు.

యానామ్ స్వాతంత్ర్యోద్యమం

ఫ్రెంచి అధికారుల వైఖరి ఖండన

కాకినాడ, మే 8. యానామ్ ఇండో చీనాలో కలవాలని ఉద్యమం సాగించున్న శక్తిని భయపెట్టడానికిగాను ఫ్రెంచి ఇండియా అధికారులు అక్రమంగా సారా తయారుచేసేవారితో గూండాలను సమీకరించుకున్నారని ఫ్రెంచిఇండియా విలీన ఉద్యమ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దాదాలా ఈరోజు అన్నారు

బలోపేత స్వాతంత్ర్యసిద్ధికి గతంలో తాను సాగించిన ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ కీర్తిప్రతిష్ఠలకు తగ్గట్టు వ్యవహరించవలసిందిగా ఫ్రెంచి రాజకీయ వేత్తలకు ఆయన విజ్ఞప్తిచేశారు. యీ సందర్భంలో ఆయన యిలా అన్నారు.

"ఫ్రెంచివారి స్వాధీనంలోవున్న యానామ్ కోస్తా జిల్లాలంతటికీ సారా సప్లయిచేసే కేంద్రంగా ఉన్నది అక్రమంగా సారా తయారుచేసేవారు సుమారు 80 వేలమంది అక్కడున్నారు యానామ్ స్వాతంత్ర్యోద్యమపరులను భయపెట్టడానికిగాను ఈతరగతి ప్రజల నుంచి ఫ్రెంచి అధికారులు గూండాలను సమీకరించుతున్నారు. వారు చేస్తున్న ఈ పనివల్ల ఫ్రాన్సుకు అపకీర్తి వస్తుందని ఫ్రెంచి అధికారులుగమనించవలసిఉన్నది అంతేగాక వారి ఈ చర్య తీవ్ర పరిణామాలకు కారణం కాగలదని కూడా వారు గమనించాలి."

రాష్ట్రాల మధ్య అమ్మకం పన్ను

రద్దు కావాలని ఎస్. కె. పాటిల్ సూచన

న్యూఢిల్లీ, మే 8: ఒకరాష్ట్రం నుంచి మరొకరాష్ట్రానికి జరిగేవ్యాపారంపై అమ్మకంపన్ను తొలగిస్తూ రాజ్యాంగంలోని 226-వ సూత్రాన్ని సవరించటం అవసరమని బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎస్. కె. పాటిల్ నేడిక్కడ సూచించారు.

అమ్మకం పన్నును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెంటికీ చెందిన అంశంగా నిర్ణయించాలని కూడా సూచించారు.

రాజభవనం సిబ్బందికి గృహాలు

దాదాపు 100 సిద్ధం

కర్నూలు, మే 8 రాజధిభవనం ఉద్యోగులకుగాను రాజధిభవనం ఎస్టేట్‌లో రేపటికి సుమారు వంద యిండ్లు సిద్ధమవుతవి.

రాజధిభవనం ఆవరణలో రేపు జరుగనున్న సభలో ఆ యిండ్లను ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి. పుల్లారెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రభుత్వముద్రణాలయ భవనానికీ, ప్రభుత్వోద్యోగుల కాలనీకీ ఈవారంలో ప్రారంభోత్సవములు జరిగినవి. ప్రభుత్వ అతిథి గృహ భవనానికీ, శాసనసభా భవనానికీ ఈవారంలో శంకుస్థాపనోత్సవాలుజరిగినవి

పంచాయతీల పదవీ కాలం పొడిగింపు

కర్నూలు, మే 9: బనగానపల్లి ఎస్టేట్‌లోని పంచాయతీలతోసహా రాష్ట్రంలోని పంచాయతీబోర్డుల సభ్యులు పదవిలోవుండే కాలాన్ని 1954 డిసెంబరు మొదటితేదీవరకూ పొడిగించుతూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

తక్షణయుద్ధవిరమణకుఫ్రాన్స్ విముఖత

అంతర్జాతీయ పర్యవేక్షణకింద ఒప్పందం జరగాలని జార్జి బిడాల్ట్ ప్రతిపాదన: కమ్యూనిస్టు సూచనలకు పశ్చిమరాజ్యాల తిరస్కృతి

జెనీవా, మే 8: నేడిక్కడ ఇండోచైనా సమస్యపై తొమ్మిది రాజ్యాల చర్చలు ప్రారంభమయినవి. ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్ట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ అంతర్జాతీయ పర్యవేక్షణకింద యుద్ధ విరమణ కుదుర్చుకునేందుకు ఒక ప్రతిపాదన చేశారు. తక్షణ యుద్ధవిరమణను ప్రతిపాదించారు.

ఈ సమావేశంలో నాలుగు అగ్రరాజ్యాలు, చైనా, వీట్మిన్, లావోస్, కాంబోడియా, వీట్నాంలు పాల్గొన్నవి.

బిడోల్ట్ మాట్లాడిన వెనువెంటనే కమ్యూనిస్టు ప్రతినిధులు మాట్లాడుతు కాంబోడియా, లావోసల స్వతంత్ర భ్రభుత్వాలనుకూడా (శ్మేర్, పథేత్ లావ్) ఈ చర్యలకు ఆహ్వానించాలని ప్రతిపాదించగా పశ్చిమరాజ్యాలు దానికి నిరాకరించినవి.

ఫ్రెంచి 'కీలుబొమ్మ' రాజ్యాల్లో ఒకటయిన కాంబోడియా ప్రతినిధి కమ్యూనిస్టు ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ శ్మేర్, పథేత్ లావ్ తమను 'బూచుల' వంటివేకాని నిజమయినవి కావనీ, ఆ బూచులను, సమావేశానికి పిలవటం అనవసరమనీ అన్నారు దానికి వీట్మిన్ ప్రతినిధి "ఇటువంటి బూచులే ఇండోచైనాలో ఫ్రెంచివీరులను హతమార్చినవ"ని చెంపపెట్టు పెట్టినట్టు జవాబిచ్చారు.

ఈ సమావేశానికి బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ అధ్యక్షత వహించారు. ఈయన, మూలటోవ్ ప్రతిరోజూ అధ్యక్షత వహిస్తూ వుంటారు.

బీడోల్ట్ ప్రతిపాదనలు

బీడోల్ట్ సమావేశంలో మొట్టమొదట మాట్లాడుతూ ఇండోచైనా యుద్ధ పరిష్కారానికి ఫ్రెంచి ప్రతిపాదనలను వివరించారు అందులో ప్రధానాంశాలివి:

(1) ఫ్రాన్స్ తక్షణ యుద్ధ విరమణకు అంగీకరించదు. తన సేనలకూ, తన పౌరులకూ తగిన రక్షణలను ఇస్తూ హామీలు ఏర్పాటు చేయబడినప్పుడే యుద్ధ విరమణకు ఫ్రాన్స్ అంగీకరిస్తుంది

(2) యుద్ధవిరమణ ఏపద్ధతిమీద జరగాలో, హామీలు వివిధంగా ఉండాలో సూచిస్తూ ఈ సమావేశంలో ముందుగా ఒక తీర్మానం చేయాలి. ఈ సమావేశంలోపుదిరినప్పందాన్ని బలపరుస్తామని, ఇందులో పాల్గొన్న దేశాలన్నీ హామీ ఇవ్వాలి

(3) ఈ ముఖ్య సూత్రాల మీద ఒప్పందం కుదిరినవెంటనే యుద్ధవిరమణకు అవసరమయిన చర్యలను తీసుకోవచ్చును

(4) రాజకీయ సమస్యలన్నిటినీ యుద్ధం నిలిచిపోయిన తరవాత క్రమక్రమంగా పరిష్కరించుకోవచ్చును ఇండోచైనా ప్రజలు స్వేచ్ఛగా జరిగిన ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచినప్పుడే ఇండోచైనా సమస్య అత్యుత్తమ పద్ధతిలో పరిష్కారం కాగలదు

ఇండోచైనాలో యుద్ధం జేశస్వాతంత్ర్యాన్ని గురించి కాదనీ, కమ్యూనిస్టుల బారినుంచి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడేందుకే జరుగుతున్నదనీ, లావోస్, కాంబోడియాలపై దురాక్రమణ జరుగుతున్నదనీ, వీట్నాంలో మాత్రం అంతర్యుద్ధం సాగుతున్నదనీ ఆయన అన్నారు.

యుద్ధ విరమణపరతులు

తన సహచర రాజ్యాల్లో ఒకటి, ప్రస్తుతం ప్రధాన యుద్ధ రంగమూ అయిన వీట్నాం తరఫున తాను యుద్ధ విరమణకు ఈ కింది షరతులను తెలియజేస్తున్నట్లు ప్రకటిస్తూ బీడోల్టు ఈ కింది అంశాలను ప్రతిపాదించారు.

(1) వీట్నాం సేనలకూ, పౌరులకూ తగిన రక్షణ హామీలు లభించినప్పుడూ యుద్ధ విరమణ దుర్వినియోగం కాదన్న హామీలు ఇవ్వబడినప్పుడే యుద్ధ విరమణ జరగాలి

(2) యుద్ధ విరమణకు ముందు ఉభయపక్షాల స్థిరసేనలు కొన్ని నిర్ణీత ప్రాంతాల్లో చేరాలి ఆ నిర్ణీత ప్రాంతాలను జెనీవా సమావేశం, ఉభయ సేనానులను సంప్రదించి నిర్ణయించాలి.

(8) ఉభయ పక్షాల తాత్కాలిక సేనలనూ (గెరిల్లాలు మొదలు) పోలీసులనూ నిరాయుధం చేయాలి

(4) యుద్ధ ఖైదీలనూ, శాంతి పౌరులనూ వెంటనే విడిచిపెట్టాలి.

(5) ఈ చర్యలన్నీ సక్రమంగా జరిగేటు చూసేందుకు అంతర్జాతీయ కమిటీల కంట్రోలు ఏర్పడాలి

(6) పై అంశాలన్నిటి మీదనూ ఒప్పందం కుదిరిన మీదట యుద్ధ విరమణ అమలు జరగాలి.

(7) ఒప్పందంపై సంతకాలు జరిగిన తరవాత ఒక నిర్ణీత దినం నుంచీ స్థిరబలాలను నిర్ణీతప్రాంతాల్లో చేర్చటం, తాత్కాలికబలాలనునిరాయుధం చేయటంప్రారంభం కావాలి

(8) వీట్మిన్‌ల స్థిరబలాలూ, తాత్కాలిక సేనలూ అన్నీ లావోస్, కాంబోడియాల నుంచి ఉపసంహరించబడాలి.

మాలటోవ్ ప్రతిపాదన

బీడోల్టు అనంతరం వీట్మిన్ ప్రతినిధీ, ఆ తరవాత మూలటోవ్ మాట్లాడారు.

మూలటోవ్ ఈ సమావేశానికి శ్మేర్, పథేత్ లావ్‌లను కూడా ఆహ్వానించాలని ప్రతిపాదిస్తూ, ఈ అంశం మీద చైనాతో సహా 'అయిదు' అగ్రరాజ్యాలు సమావేశమయి చర్చించాలని ప్రతిపాదించారు కాని పశ్చిమరాజ్య ప్రతినిధులు ముగ్గురూ దానిని ప్రతిఘటించి, సమావేశానికి ప్రభ్యులను ఆహ్వానించవలసింది కాబట్టి జేశాలేవని చెర్లిన్ పథలో నిర్ణయమయిందని అన్నారు

అప్పుడు ఈడెన్ మూడవ మీద సమావేశం పోటు వారం వాటికి వాయిదాపడ్డది

హెచ్. మిన్ వైఖరి

వీట్మిన్ ప్రభుత్వాధ్యక్షుడు డా॥ హోచిమిన్ ఇండోనీషియా వార్తాసంస్థ 'అంతరా' చేసిన ప్రశ్నలకు నిన్న సమాధానం పంపుతూ జెనీవా సభలో ఇండోచైనా, కొరియా సమస్యలను పరిష్కరించగలదన్న ఆశను వెల్లడించారు ఇండియా, ఇండోనీషియా, బర్మాల శాంతి సూచనను శాంతికి దారి తీయగలదన్న ఆశను వెల్లడించారు ఇండోచైనా స్వాతంత్ర్యం, ఏకీకరణ, ప్రజాస్వామిక స్వేచ్ఛ అనే ప్రాతిపదికమీద ఫ్రాన్స్‌తో యుద్ధవిరమణ చర్చ ప్రజలకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

ఇండోచైనా సమస్య శాంతియుతంగా పరిష్కారంకాకుండ ఇండోచైనా అడ్డగిస్తున్నదనీ, శాంతిని భగ్నం చేసేనిమిత్తం ఇండోచైనాలో ప్రయత్నం జోక్యం కలిగించుకోవాలని కూడా అమెరికా ఆలోచిస్తున్నదనీ ఆయన ఆరోపించారు.

ఆసియాదేశాలలో సైనిక ఒప్పందాలు చేసుకోవాలని అమెరికా చేస్తు

(2 వ పేజీ చూడుడు)

'దేశభద్రత, ఆర్థిక సౌష్ఠవం గుర్తించి భాషారాష్ట్రాలను ఏర్పాటుచేయాలి'

హైద్రాబాద్ విభజనజరగాలని మహాసభ తీర్మానం

'కళాశాలల్లో నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టాలి'

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

హైద్రాబాదు, మే 8: పాక్-అమెరికా సైనిక ఒడంబడిక ఇండియాపై దురాక్రమణకు-ముఖ్యంగా కాశ్మీర సమస్య విషయంలో-దుర్వినియోగం చేయబడుతుందనే అభిప్రాయాన్ని అఖిలభారత హిందూమహాసభ వ్యక్తపరిచింది. జాతీయ రక్షణశాఖలలో, యుద్ధ పరిక్రమలలోగల బందరూంగ దళాన్ని ఏరివేయటం విషయంలో భారతప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని హిందూమహాసభ కోరింది.

"హైద్రాబాదు రాష్ట్రం తెలంగాణా, మరాట్వాడా, కర్ణాటక భాషా రాష్ట్రాలుగా విడకొట్టబడి, పొరుగు భాషారాష్ట్రాలలో విలీనం చేయబడాలి. నిజాంరాజ్‌ప్రముఖ్ పదవి నుంచి తొలగించబడాలి" అని హిందూమహాసభ తీర్మానించింది.

"భాషా ప్రాతిపదికగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగాలి. ప్రస్తుత రాష్ట్రాల సరిహద్దులను అవసరమైన చోట సవరించబడాలి" అని అఖిల భారత హిందూ మహాసభ ఇవ్వాళ ఇక్కడ తీర్మానించింది

కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో నిర్బంధ సైనికశిక్షణ ప్రవేశపెట్టాలనీ, శక్తివంతమైన పెరిటోరియల్ సైన్యాన్ని నిర్మించి, పూర్తి ప్రజాసహకారాన్ని హిందూజాతినుండి భారతప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

దేశంలోని ప్రజలందరూ విభేదాలను విస్మరించి మాతృదేశ రక్షణకు చేయగలిగినంతవరకూ త్యాగానికి సంసిద్ధముకావాలని విజ్ఞప్తిచేసింది.

అఖిలభారత హిందూ మహాసభ బహిరంగ సమావేశంలో పాక్-అమెరికా సైనిక ఒడంబడికను గురించి విషయ నిర్ణయసభ చేసిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఇవ్వాళ సాయంత్రం ఆమోదించింది.

రష్యా సిద్ధాంతాలకు దాసోహమనకుండా, రష్యాతో ఇండియా సైనిక ఒడంబడిక చేసుకోవాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ వి. వి. గోగ్‌టే తెచ్చిన సవరణ అధికసంఖ్యాక ఓట్లతో ఓడించబడింది గోగ్‌టే సవరణను ప్రతిపాదిస్తూ గత యుద్ధప్రారంభంలో రష్యాతో జర్మనీ ఒడంబడిక చేసుకున్నా కమ్యూనిస్టు దేశం కాలేదన్నారు సవరణను బలపరుస్తూ శ్రీ ఇంద్రప్రకాశ్ (ఢిల్లీ) అమెరికా పరాయంబల్లక్కన్నా, ఇస్లామ్‌అనుకూలతవల్ల ఎక్కువప్రమాదం ఉన్నదనీ, రష్యా సహాయాన్ని ఇండియా పొందినా, కమ్యూనిసు విధానాన్ని ఆమోదించరాదనీ, చైనా, రష్యా, ఇండియాలు బలీయమైన శక్తిగా ఏర్పడవచ్చునీ అన్నారు

మాజీ మహాసభ అధ్యక్షుడు డాక్టరు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, బొంబాయి ప్రముఖ న్యాయవాది శ్రీ. ఎన్ థారఫ్‌ల మరణానికి విచారం సూచకంగా నిలబడి సానుభూతి తీర్మానాన్ని ఆమోదించారు.

పాక్-అమెరికా సైనిక ఒడంబడిక

డాక్టర్ ఎస్. బి ఖరేగారు పాక్-అమెరికా సైనిక ఒడంబడికకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ స్వర్గానికీ, భూలోకానికీ ఉన్నంతే తేడా కమ్యూనిజానికీ, హిందూ మతానికీ మధ్య ఉన్నదనీ, కమ్యూనిస్టు పద్ధతి ప్రజాస్వామిక విధానంకాదనీ, తీర్మానంలో ఇండియా అమెరికా ప్రతిపత్తి రాజ్యాల సహాయాన్ని కాంక్షే ప్రమాదాన్ని పేర్కొనటం జరిగిందనీ, వివరణ అనవసరమన్నారు. మహమ్మద్ షర్ఖాద్‌కారీ, వి. జి. దేశ్‌పాండేగార్లు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు

డాక్టరు ఖరేగారు ప్రతిపాదించిన తీర్మానంలో ఇలా వివరించబడింది

"పాక్-అమెరికా సైనిక ఒడంబడిక వల్ల భారత ప్రభుత్వం వ్యక్తపరుస్తున్న ఉద్దేశాలకాన్ని మహా సభ ఖండిస్తోంది. ఇండియాపై, ముఖ్యంగా కాశ్మీర్‌పై సైనిక ఒడంబడిక దురాక్రమణకు దుర్వినియోగించబడదని అభిప్రాయపడటానికి మహాసభ సంసిద్ధం కాదు. కాశ్మీర్ పై తమ అన్యాయమైన హక్కును బలవంతంగా ఇండియా చేపట్టిందటానికీ, కాశ్మీర్‌లో అక్రమంగా ఆక్రమించుకున్న నూడవ భాగం పై హక్కును ఆమోదింప చేసుకోటానికీ పాకిస్తాన్ అమెరికాతో ఒడంబడికకు దిగిందని మహాసభ గాఢంగా విశ్వసిస్తోంది

రాజకీయ చతురతలేని తమ విధానం వల్ల ప్రపంచ ప్రజాస్వామ్యాన్నే బలహీన పర్చగలదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ను హెచ్చరిస్తోంది. ఇండియా సాంస్కృతికంగా, శాస్త్రీయంగా టోటలిటేరియన్ నిజంకు పూర్తిగా వ్యతిరేకి అనీ, స్నేహ విరుద్ధమైన అమెరికా చర్యలో, ఎవరి పైకక్షతిక్షటటానికి పాకిస్తాన్‌కు తోడ్పడిందో వారి సహాయాన్నే ఇండియా పొందేపరిస్థితికి దోహదం చేయవచ్చు పాశ్చాత్య ప్రజాస్వామ్య ప్రభుత్వాలు భారత దృక్పథాన్ని సరిగా వ్యక్తీకరించటంజరుగలేదని విచారాన్ని వెలిబుచ్చుతున్నాం. ఇండియా ప్రచారంవల్ల పత్రికలకు లాభంలేదు ప్రజాస్వామ్య విధానాలను అంటిపెట్టుకొని ఉండే వ్యక్తులు పాశ్చాత్య దేశాలలో భారతదేశ మనస్తత్వాన్ని వ్యక్తపరచాలి.

భారతప్రభుత్వం పెద్దపెట్టున రక్షణదర్యలకు పూనుకోకపోవటాన్ని, దేశానికి తీవ్రవరణ ఘనస్వభంతో ప్రస్తుత క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనటానికి జాతిని సంసిద్ధం చేయటానికి ఉపక్రమించక పోవటానికి మహాసభ ఆందోళన చెందుతోంది. రక్షణశాఖలలోనూ, యుద్ధపరిక్రమలలోనూ పంచమాంగ దళాలను ఏరివేయటానికి భారత ప్రభుత్వం పూనుకోవాలి తమలోని విభేదాలను విస్మరించి, సమైక్యంగా మాతృదేశం రక్షణకు భారతప్రజలు సదుంకట్టి, మహాత్యాగాలకు సంసిద్ధం కావాలి కళాశాలలలోనూ, యూనివర్సిటీలలోనూ నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టాలి. బలీయమైన పెరిటోరియల్ సైన్యాన్ని నిర్మించాలి ప్రజాసహకారాన్ని పూర్తిగా సంఘటిత పర్చాలి. సరిహద్దులలో రక్షణకు బలీయమైన సైన్యాలను ఏర్పాటు చేసి, పంచమాంగదళం దేశంలో ప్రవేశించకుండా పనికట్టాలి"

భాషారాష్ట్రాలు

శ్రీ వైడి జోషీ హైదరాబాద్ రాష్ట్రాన్ని మూడుభాషా ప్రాంతాలుగా విడకొట్ట, ఆనుకొని వున్న భాషా రాష్ట్రాలలో చేర్చాలనీ, నిజాముకు రాజ్ ప్రముఖ్ పదవినుంచి తొలగించాలనీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిని మహాసభ ఆమోదించింది

శ్రీ గోగ్‌టే ప్రతిపాదించిన తీర్మా

(2 వ పేజీ చూడుడు)

మద్రాస్‌కు సర్దార్ పణికర్ రాక

ఫజల్ అలీ కమిషన్ చర్చలకు నడ్డాహం

మదరాసు, మే 9: ఇండియా ప్రభుత్వం నియమించిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషనువారు (ఫజల్ అలీ కమిటీ) మే 11 వ తేదీనుండి మదరాసులో విచారణను ప్రారంభించగలరు. మదరాసులో కమిషను విచారణ శాలు సురోజులపాటు సాగగలదు.

ముగ్గురు సభ్యులుగల యీ కమిషను అధ్యక్షుడు సయ్యద్ ఫజల్ అలీగారు రేపు 10 వ తేదీ సాయంత్రం మదరాసుకు వస్తున్నారు

కమిషను సభ్యులలో కాశ్మీర సర్దార్ కే. యం. పణికర్‌గారు ఢిల్లీ నుండి నిన్న మధ్యాహ్నం మదరాసు వచ్చేశారు మాజీ సభ్యుడు శ్రీ హృదయనాథకుంజ్రూగారు మదరాసులో కమిషను విచారణపుడు రాజాలక పోవుదురని తెలుస్తున్నది.

దళాలను ఏరివేయటానికి భారత ప్రభుత్వం పూనుకోవాలి తమలోని విభేదాలను విస్మరించి, సమైక్యంగా మాతృదేశం రక్షణకు భారతప్రజలు సదుంకట్టి, మహాత్యాగాలకు సంసిద్ధం కావాలి కళాశాలలలోనూ, యూనివర్సిటీలలోనూ నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టాలి. బలీయమైన పెరిటోరియల్ సైన్యాన్ని నిర్మించాలి ప్రజాసహకారాన్ని పూర్తిగా సంఘటిత పర్చాలి. సరిహద్దులలో రక్షణకు బలీయమైన సైన్యాలను ఏర్పాటు చేసి, పంచమాంగదళం దేశంలో ప్రవేశించకుండా పనికట్టాలి"

కాశ్మీర్ సమస్యపై చర్చలలో పూర్తి ప్రతిష్టంభన ఏర్పడిందట

పాక్ పార్లమెంటులో మహమ్మదలీ ప్రకటన

కరాచీ, మే 8 కాశ్మీరు విషయమై భారతదేశంతో సంప్రతింపులు ప్రస్తుతం పూర్తిగా ప్రతిష్టంభించిపోయినవని పాక్ ప్రధాని మహమ్మదలీ ఇవ్వాళ పార్లమెంటులో తెలియచేశారు

అగ్నేయాసియా ప్రధానుల సమావేశంలో కాశ్మీర్ గురించి చర్చించారా అన్న ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన సభ్యులు అన్నారు. ఇదివరకే చెప్పినట్లు నేను, ఆ సమావేశం మొదటిరోజునే ఈ ప్రాంతజేశాల మధ్యగల, కాశ్మీర్ వంటి, ప్రధాన తగాదాలు తీరకుండా వున్నంతవరకూ వీటికి అన్యోన్యం కుదరదని చెప్పివున్నాను. కాశ్మీర్ గురించి చర్చించే విషయమై ప్రధానులలో ఎకీభావం లేకపోయింది అందుచేత దీనిని చర్చించలేదు.

భారతప్రధాని నెహ్రూతోనూ, ఇతర ప్రధానులతోనూ విడిగానైనా మీరు ఈ విషయం చర్చించారా అని అడగ్గా లేదన్నారు.

రాజ్యాంగ పరిషత్తు బెంగాలీని కూడా ఉర్దూతో పాటు అధికార భాషగా గుర్తించినందుకు నిరసనగా ఉర్దూ అభిమానపత్రికలు ఇవ్వాళ అసంతృప్తిసూచకమైన వెల్లబార్లతో వెలువడినాయి

పాకిస్తాన్ ప్రభుత్వం రెండుల జ్వేషాపన్యాలను కలిగించే విషయాలు ప్రచురించాయనే ఆరోపణపై పాక్ పంజాబు ప్రభుత్వం రెండు భారతీయ పత్రికల ప్రతులను స్వాధీనం చేసుకొంది. వీటిలో ఒకటి బెంగళూరునుంచి వెలువడే పాస్‌బాన్ దినపత్రిక మార్చి 26 వ తేదీ ప్రతి, రెండవది ఢిల్లీ, అమృతసర్‌ల నుంచి వెలువడే వీరభారత్ దినపత్రిక మార్చి 30-వ తేదీ ప్రతి.

ఢాకాలో టాగూర్ జయంతి

ఢాకాలోని భారతప్రతినిధికార్యాలయంలో ఇవ్వాళరవీంద్రనాథఠాగూర్ 94-వ జయంతి జరిపారు ప్రధాని ఫజ్లుల్ హక్కును ప్రధానాతిథిగా ఆహ్వానించారు. ఆయన ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, బెంగాలీ భాషను కూడా పాకిస్తాన్ అధికార భాషగా గుర్తించటమయిందని తొలిసారిగా ప్రకటించారు బెంగాలీభాషా సారస్వతశాలకు, టాగూర్ చేసిన అపారసేవను ప్రస్తుతించారు

అంతర్రాష్ట్రీయ నదీలోయ ప్రాజెక్టులపై ప్రత్యేకబిల్లు

న్యూఢిల్లీ, మే 8 అంతర్రాష్ట్రీయనదీ, నదీలోయల అభివృద్ధి బిల్లు చిత్తుప్రతులను వివిధరాష్ట్రాలు పరిశీలనకు పంపి, వారిని అభిప్రాయాలు తెలియచేయమని కోరామనీ, ఈ బిల్లుని బహుశా పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగవచ్చునీ ప్లానింగు మంత్రి గుల్జారీలాల్‌నందా ఇవ్వాళ తనవద్దకువచ్చిన మద్రాసు పార్లమెంటు సభ్యులకు తెలిపారు.

నీటిపారుదల మంత్రి శ్రీ వైకుంఠలాల్ మెహతా తెలియచేశారు.

ఈ బిల్లుని మొన్ననే తిరుగతోడి సంస్కరించడం జరిగింది.

ఒకనెల రోజులలో, రాష్ట్రాలనుంచి జవాబు రావచ్చునని మంత్రిగారు చెప్పారు.

భారత ప్రభుత్వము

3½% నేషనల్ ప్లాన్ ఋణము 1964

1964 ఏప్రిల్ 19 తేదీన అసలు విలువకు చెల్లించబడును

1954 ఏప్రిల్ 19 తేదీ నుండి తిరుగా జోటీసు యిచ్చువరకు దొట్టి పరిమితి లేకుండా రొఖము లేక చెక్కులద్వారా చందాలు అంగీకరింపబడును.

జారీ విలువ రు 100 కి: రు 98-8-0 (నామినల్). 1954 ఏప్రిల్ 19 తేదీ నుండి వడ్డీ చేరును గాన, 1954 ఏప్రిల్ 26 నుండి మే నెల 1 తేదీ వరకు ప్రతి రు 100/-లకు 9 పైసలు వంతున నికర వడ్డీ లెఖ క్రింద జమకట్టుచూ అటు తరువాత ప్రతి వారమునకు 9 పైసల చొప్పున హెచ్చువేయబడును.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, బెంగళూరు నందలి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, హైదరాబాదు, మైసూరు స్టేటులలో తప్ప ఇండియాలో ఇతర ప్రదేశములోని ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలలోను, హైదరాబాదు స్టేటు నందు హైదరాబాదు స్టేటు బ్యాంకి బ్రాంచిలలోను, మైసూరు స్టేటు నందు, మైసూరు, షిమోగా, మాండ్య యందున్న, మైసూరు బ్యాంక్ లిమిటెడ్ యొక్క బ్రాంచిలలోను, ప్రభుత్వపు ట్రెజరీలు సబ్-ట్రెజరీ లన్నింటిలోను పై దరఖాస్తులు అంగీకరింపబడును.

పూర్తి వివరములు పైన తెల్పిన ఏ ఆఫీసులో గాని బ్రాంచీలు లేక ట్రెజరీలలో గానిపొందవచ్చును

'ఇండోచైనా సమస్యను జెనీవా సభ శాంతియుతంగా పరిష్కరించలేకపోతే విదేశీయుల జోక్యం తప్పనిసరే'

— ఫ్రెంచి సర్వసేనాని నవార్ ప్రకటన

సైగాన్, మే 8 "ఇండోచైనా సమస్యను జెనీవా సభ శాంతియుతంగా పరిష్కరించలేకపోతే, విదేశీయుల జోక్యం తప్పనిసరి అవుతుంది," అని ఇండోచైనాలో ఫ్రెంచి సర్వసేనాని జనరల్ నవార్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టపరిచారు

దీన్‌బీన్‌ఫూ పోరాటంలో వీట్మిన్లు కొత్తరకం యుద్ధవిధానాన్ని అనుసరించారనీ, వాళ్లి ఫిరంగులపధాటినీ, విమాన విధ్వంసక ఫిరంగుల సమీకరణను చూస్తే గతియుద్ధంలో చైన, కొరియా పోరాటాలు జ్ఞాపకం వస్తున్నవనీ, కందకాల పోరాటాన్ని చూస్తే 1914 యుద్ధంలోని వర్డూన్ పోరాటం జ్ఞాపకము వస్తున్నదనీఅన్నారు ఇకముందు వీట్మిన్‌లు భారీపోరాటాల్లో ఈ పద్ధతినే ఉపయోగించగలరనీ అప్పుడు అప్పుగా ఫ్రెంచియూనియను బలాలు బారీముందు నిలవలేవనికూడా ఆయన వివరించారు.

ఫ్రెంచివిస్థాలు

సేనాని ఖైదు

దీన్‌బీన్‌ఫూ పోరాటంలో 4 వేల మంది ఫ్రెంచిసైనికులు చనిపోవటం, గాయపడటం జరిగిందనీ, 8 వేలమంది పట్టుబడ్డారనీ జనరల్ నవార్ నేడిక్కడ అంచనావేశారు. మొత్తంమీద ఇక్కడ జరిగిన యుద్ధము యిరవై రోజులు సాగినదనీ, పథ్నాలుగువేల సైన్యానికి బదులుగా ఉత్తర ప్రాంతం నుంచి ఫ్రాన్స్ సేనలను తీసుకుని వస్తుందని ఫ్రెంచి అధికారులు తెలియజేస్తున్నారు. అయితే దీన్‌బీన్‌ఫూలో పడిపోయినవారిలో ఫ్రెంచి పెరాచూట్ పటాలాల్లో అత్యుత్తమమయినవీ, ఫారన్‌లీజినరీలూ ఉన్నారు. ఇంతమంచి బలాలను ఫ్రాన్స్ తీసుకుని రావటం కష్టమేనని చెప్పబడుతున్నది.

దీన్‌బీన్‌ఫూ సేనాని బ్రిగేడ్ జనరల్ కాస్ట్రీస్ బందీఅయినట్లు వీట్మిన్ వార్తాసంస్థ వార్తను, వార్తా రేడియో నేటి రాత్రి ప్రకటించింది దీన్‌బీన్‌ఫూలో మొత్తం 17 ఫ్రెంచి పటాలాలు నాశనమయినట్లు వీట్మిన్ రేడియో నిన్నరాత్రి ప్రకటించింది ఫ్రెంచి సైన్యాలు మొత్తం ఇండోచైనాలోని బలాల్లో ఇరవయ్యోవంతు అని ఫ్రెంచి అధికారులు చెపుతున్నారు.

వీట్మిన్‌ల నష్టం వాళ్ళ మొత్తం బలంలో పదోవంతు ఉంటుందని ఫ్రెంచి అధికారులు అంచనావేశారు కొత్తబలాలను కూర్చుటం వారికి కష్టమేమీ కాకపోయినప్పటికీ, అధికారులను కేర్పరుచటం కష్టమే అవుతుందని వాళ్ళుఅంటున్నారు.

దీన్ బీన్ ఫూ పతనవార్త

వీట్నాం 'రక్షణ' మంత్రికే తెలియదట

ఫ్రెంచి ప్రధాని లానియల్ ప్రకటించేవరకూ దీన్ బీన్ ఫూ పడిపోయిందని వీట్నాం 'రక్షణ' మంత్రిగారికే తెలియదని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

నేడు బాన్‌కింగ్‌లో ప్రెసిడెంట్ బావోహోతో భారతదూత జాతీయ భద్రతాసంఘాన్ని సమావేశపరచి అగ్రనాయకులతో సమాలోచనలు జరిపారు. సర్వసేనాని డాడ్‌ఫర్డ్, ఉపాధ్యక్షుడు నిక్సన్, విదేశాంగ మంత్రి డల్లెస్ ప్రభృతులు ఇందులో పాల్గొన్నారు.

యుద్ధవిరమణకు ఫ్రాన్స్ చేసిన ప్రతిపాదనలనుగురించీ, ఆ గ్నే యా సియా రక్షణవ్యవస్థనుగురించీ వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

స్వతంత్ర ఆసియా దేశాల సమ్మతి అవసరం

మెడ్‌ఫర్డ్, మే 8 ఆసియా సమస్యలపై స్వతంత్ర ఆసియారాజ్యాలను సంప్రదించనిదే, సమిష్టి రక్షణ పథకాలేవీ సాగవని అమెరికాలోని భారతదూతగారి జ. ఎల్ మెహతా నేడిక్కడ న్యూ ఇంగ్లండ్ రాష్ట్ర రాజకీయసంఘ సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు

కొలంబో పౌరుల హెచ్చరిక

సింహళంలోని ప్రతిపక్షాలన్నీ కలిసి నేడు కొలంబోలో ఒక బహిరంగసభ జరిపి దీన్ బీన్ ఫూ విజయానికి వీట్మిన్‌లను అభినందిస్తూ తీర్మానించినవి. జెనీవాలోని వీట్మిన్ ప్రతినిధికి అభినందన టెలిగ్రాం పంపటానికి తీర్మానించినవి.

ఇండోచైనాకు వెళ్ళి, ఫ్రెంచి బలాలకు సింహళం ద్వారా పారిశ్రామికసాయం అందజేయవలసిందని సింహళం ప్రధానిని కోరటానికీ, తద్వారా ఇండోచైనా శాంతికి దోహదంచేసి, ఆసియా ప్రధానుల నిర్ణయాన్ని అతలుపరచవలసిందిగా ఆయన్ను హెచ్చరించటానికీ తీర్మానించ బడ్డది

పాక్ ప్రజలకు భారత ప్రజల హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 8. ఇక్కడ జరిగిన అఖిల భారత మహాసభ (రేడియో కాన్ఫరెన్స్) పాక్-అమెరికన్ ఒప్పందాన్ని నిరసిస్తూ, అంతర్జాతీయ వైరుధ్యాలు తగ్గిపోవాలని కోరుతూ తీర్మానించింది పాక్ - అమెరికన్ ఒప్పందం పాక్ స్వాతంత్ర్యానికే ప్రమాదకారి అని పాక్ ప్రజలను ఈ సమావేశం హెచ్చరించింది.

కాలాలంటే ఇండియాకూడా సైనిక సహాయం చేస్తామని ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదనను నిరాకరించినందుకు ప్రధాని నెహ్రూను అభినందించింది

ఆసియాదేశాలపై పెత్తనం సంపాదించటానికి అమెరికాచేస్తున్న ప్రయత్నాలను విమర్శిస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్టు, పి ఎస్ పి. నాయకులు మాట్లాడారు.

దక్షిణ కొరియాకు అదనపు ఆయుధాలు

అమెరికా కురీ విజ్ఞప్తి

సేవూల్, మే 8 దక్షిణ కొరియన్లు యావత్తు కొరియా ద్వీపకల్పాన్ని రక్షించటానికి కావలసిన ఆయుధాలను అమెరికా సహాయం చేయాలని సింగ్మన్ రురీ నేడొక విజ్ఞప్తిచేశారు. అమెరికా మొదలైన దేశాలు కలకాలం కొరియా రక్షణకు సేనల్ని పంపటం పడదు. కనుక ఈ చర్య తీసుకోవాలని ఆయన వివరించారు.

పరాగ్వే కొత్త అధ్యక్షుడు

అసన్‌షన్ (పరాగ్వే), మే 8 — పరాగ్వే అధ్యక్షుడుగా కోలెరో పెరీరా ఇవ్వాళ ఎన్నికైనాడు. ఇదివరకటి అధ్యక్షుడు పెడెరికో చేస్తున్న గత నుంగళవారం సైనిక తిరుగుబాటు మూలంగా రాజీనామా యివ్వవలసి వచ్చింది.

స్వదేశీ వస్తువులను భారత మహిళలు ప్రోత్సహించాలి

అఖిలభారత హిందూమహిళా సభలో శ్రీమతి సరస్వతీబాయ్ కవనేకర్ ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

హైద్రాబాదు, మే 8 హైద్రాబాదు రాష్ట్రాన్ని విధిగా విడగొట్టి, మూడు భాషాప్రాంతాలను పారుగు భాషారాష్ట్రాలతో కలిపి వెయ్యాలని ఇవాళ 13 వ అఖిలభారత హిందూ మహిళాసభ అధ్యక్షోపన్యాసంలో శ్రీమతి సరస్వతీబాయ్ కవనేకర్ ఉద్ఘాటించారు

స్వదేశీవస్తువులనే భారత మహిళలు కోరాలనీ, అత్యవసరాలకే సొమ్మును వ్యయంచెయ్యాలనీ భారత మహిళలకు విజ్ఞప్తిచేశారు. పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ఉచిత, మొబైల్ ఆసుపత్రులు, వైద్యశాలలు తెరవాలనీ శ్రీమతి కవనేకర్ అభ్యర్థించారు.

స్త్రీవిద్యను గురించి ప్రస్తావిస్తూ సుఖవంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపటానికీ, తమ బిడ్డలకు విద్యను గరపటానికి స్త్రీలకు విద్య ముఖ్యంగా ఉపకరించాలన్నారు ముందుతరాలకు మాతృదేవతయే కారణమనీ, అందువల్ల, వనితఅవసరాలకు, సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణ్యంగా ఆ స్త్రీకు విద్య స్త్రీలకు అవసరమనీ, చదవలో అందరికి లభ్యం కావాలనీ పేర్కొన్నారు ప్రాథమిక విద్య ఉచితంగా ఇవ్వబడాలనీ, పొదుపుడు నేర్పుతనీ, కుటీర పరిశ్రమలను అభ్యసిస్తే స్త్రీలు ఆర్థికఇబ్బందులను పర్దుకోగలుగుతున్నారు.

హైద్రాబాద్ విభజన విషయంలో మహిళలు చేయగలిగిందంతా చెయ్యాలన్నారు

అహ్వానసంఘం అధ్యక్షురాలు శ్రీమతి రాధాబాయ్ పాన్‌నిట్కర్ సభ్యులకు స్వాగత మిచ్చారు.

ఛటర్జీ ప్రసంగం

మహిళా మహాసభలో అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు ఎన్. సి ఛటర్జీగారు ప్రసంగిస్తూ మహిళలు హిందూ కోడ్ బిల్లును ప్రతిఘటించాలనీ, కేంద్ర మంత్రులవద్దకు రాయబారం పెట్టి బిల్లును వదులుకోవలసిన అవసరాన్ని వారికి నచ్చజెప్పాలనీ అభ్యర్థించారు ఈ విషయంలో తాము, డాక్టర్ ఖరే అన్నివిధాల సహకరిస్తామన్నారు భారతమహిళలు 'శుద్ధి' కార్యక్రమంలో తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు

ఒక విధానం అమలుజరుపకపడాలనీ, పాశ్చాత్యదేశాలలో విడాకుల విషయంలో విముఖత ఏర్పడుతూ ఉండగా, ఇండియా అందుకు పూనుకోవటం అశ్చర్యాన్ని కలిగిస్తోందనీవివరించారు. ఇతరదేశాలలో వీటివల్ల వచ్చిన దుష్ఫలితాలను గుర్తించి విడాకులను వ్యతిరేకించవలసిందేనన్నారు.

భాదీ మనసమస్యలను పరిష్కరించరనీ, స్వాతంత్ర్యం తర్వాత భాదీ "అనుచిత చర్యలను కప్పిపుచ్చుకునే ముసుగు"గా తయారైందనీ డాక్టరు ఖరే ఆరోపించారు

హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

హైద్రాబాదు, మే 8 "హైద్రాబాదురాష్ట్రాన్ని విడగొట్టి, విశాలాంధ్ర, సంయుక్తమహారాష్ట్ర సంయుక్త కర్ణాటక భాషాప్రాంతాలను నిర్మించి, దేశంలోని వివిధ భాషలవారు అనుచితంగా, అసహజంగా, బలవంతంగా విచ్ఛిన్నంకావటానికి స్వస్తిచెప్పాలి" అని అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఇవాళ ఫజల్ అలీకమీషన్‌కు సమర్పించిన విజ్ఞప్తిలో స్పష్టీకరించబడింది

సమైక్యత, భద్రత, చారిత్రకాభివృద్ధి పేరుతో, నిజాం ఒడంబడికతో ప్రజల బాంధవ్యం కొనసాగటం జరుగరాదనీ, రాజ్ ప్రముఖ్ పదవి రద్దుతో విదేశాల కుట్రలకుఅవకాశంలేకుండా పోతుందనీ, ఇండియాకు సమైక్యత, భద్రతకు బలం చేకూరుతుందనీ పేర్కొనబడింది.

హైద్రాబాద్ రాష్ట్రంలో ఇదివరకు పశుబలంతో ప్రాంతీయభావాలు అణిచివేయబడటంవల్ల, తెలంగాణా, మరాట్వాడా, కర్ణాటక ప్రాంతాలు సాంస్కృతికంగా వెనుకబడటం జరిగిందనీ, ప్రజల సాంస్కృతికంగా, ఆర్థికంగా పెంపొందటానికి వీలుగా ఈ కృత్రిమరాష్ట్రం విచ్ఛిన్నంకావాలనీ వివరించబడింది. ఈ రాష్ట్ర విభజనతో అభివృద్ధిప్రణాళిక అమలు మరింత తేలికవుతుందనీ, తెలంగాణాలోని ప్రజలకు, ఆంధ్రరాష్ట్రంలోనివారితో సన్నిహితత్వం ఉన్నదనీ, విశాలాంధ్ర, కర్ణాటక, సంయుక్త మహారాష్ట్ర రాష్ట్రాలు ప్రస్తుత ఆంధ్ర, హైద్రాబాదు, మైసూరులకన్నా మెరుగుగానే ఉంటవనీ, హైద్రాబాద్ విభజన జరపకుండా ఇండియాతో, హైద్రాబాద్ ఆర్థిక విలీనీకరణ కాలేకాలని కోట్లెళాగ ఉంటుందనీ" విజ్ఞప్తిలో పేర్కొనబడింది

హైద్రాబాద్, బొంబాయినగరాలు వరుసగా విశాలాంధ్ర సంయుక్త మహారాష్ట్ర రాష్ట్రాలకు రాజధానులుగా చేయబడాలనీ ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణం చెయ్యాలన్న వాదం ప్రమాదకరమనీ, సంపదలేమి, తక్కువ రాబడి మరింత గా ఆ వెనుకబడిన రాష్ట్రాలను అభివృద్ధికావటంలో చేస్తుందనీ అఖిల హైద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తన విజ్ఞప్తిలో విమర్శించటం జరిగింది.

సంగీత నాట్య నాటక కళల ఉద్ధరణ: ఆంధ్ర ప్రజల కర్తవ్యం

విజయవాడలో త్యాగరాజ జయంతి ఉత్సవ సభలో శ్రీ విస్సా అప్పారావుగారి ప్రసంగం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

విజయవాడ, మే 7 "ఆంధ్రుల సంగీత, నాట్య, నాటక కళలనుద్ధరించి పరిశోధనలు జరిపి కళానిలయము శాశ్వతముగా నెలకొని దేశాభ్యుదయమునకు తోడ్పడుగాక యని ఈ సాయంత్రం యిక్కడ కొత్తగా నిర్మాణమైన శ్రీ త్యాగరాజజయంతి మహోత్సవములను ప్రారంభిస్తూ ఆచార్య విస్సా అప్పారావుగారు ఆశించారు

ఈ ఉదయం రంగంటల నుండి కొత్తగుళ్లి నుండి ఊరేగింపుగా బయలుదేరి త్యాగరాజు చిత్రపటమును పురవీధుల గుండా తీసుకొనివచ్చి కొత్త సినిమాహాలులో పూజచేశారు. ఆంధ్రదేశంలోని వివిధ సంగీత సంస్థల ప్రతినిధులు, సంగీత విద్వాంసులు, సంగీతప్రియులు ఈ ఉత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు

శ్రీ త్యాగరాజ జయంతి మహోత్సవ ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ మాజేటి రామమోహనరావుగారు సభ్యులకు ప్రతినిధులకు స్వాగతమిస్తూ యిలా చెప్పారు:

"త్యాగరాజు మన తెనుగుభాషకు సంగీతకళకు అపారమైన సేవచేసియున్నారు. మనవారియందు సమాజ సంగీతసాహిత్య కళితాభిశేషమాధుర్యమును మనకంటే యెంతో ముందుగా, మన తమిళ సోదరగాయకవరేణ్యులే గుర్తించిన విషయము మనమెన్నడు మరువరానిది అమూల్యమైన భారతీ సంగీతరచనలను భద్రపరచి, వాటి సహజకళా స్వరూపమును కాపాడి ప్రచారములోనికి తెచ్చుటలోనూ, ఒకశతాబ్దమునకు పైగా ఆ మహామహుని ఆరాధనోత్సవాలు జరుపుచుండుటయిందుకు తార్కాణము. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము గూడా యేర్పడిన యీ శుభసమయములో సైన తెమిళ గాయకులు చేయు ఆరాధనోత్సవముల వలె, ఆంధ్రగాయకులు జయంతి ఉత్సవముల సైనా జరుపుట యెంతేని విధియగుచున్నది. ఈ కారణముచేతనే, యిటీవల కొందరు గానసభా ప్రతినిధులు కళాభిమానులు యీ విజయవాడలో సమావేశమై, యీ జయంతి ఉత్సవములను, ప్రప్రథమము గా యిచ్చటనే జరుపుటకు తీర్మానించారు. ఆ తీర్మానము ఫలితమే యీ వుత్సవాలు. ఒకశతాబ్దము తరువాతసైనా ఆ మహాపురుషుని దివ్యజీవితమును దివ్యస్మృతులను ప్రబోధింపజేయు మహాకార్యములో కొంతవరకైనా నెరవేర్చినవారమవుతాము ఈ కార్యసాధనమున సహృదయులైన కళాకారులు చేయూత మాకొంతైనా లభించునని ఆశిస్తున్నాము.

సంగీత కళాభివృద్ధికి దోహద మొనరించు ఈ త్రింది ఆశయములను ప్రభుత్వదృష్టికి తెచ్చుటయే మా అభిలాష. ఆంధ్రదేశములోని విద్యా విధానమందు సంగీతమున కొక స్థానమిచ్చి, ప్రాథమిక పాఠశాలలు మొదలు కళాశాలల వరకునల అన్ని విద్యాలయములందున సమర్థులను సంగీతాధ్యాపకులను ఏర్పాటు చేయాలి, అట్టి సంగీతాధ్యాపకులకు సశాస్త్రీయమైనలక్ష్య, లక్షణజ్ఞానములవడుటకు తగు శిక్షణ కొనసగు సంగీతాధ్యాపకుల శిక్షణ కళాశాల ఒకటి ఏర్పాటు చేయాలి ఇట్టి శిక్షణ పొందినవారిని శేష తత్తులమైన శిక్షణ పొందినవారిని అధ్యాపకులుగా నియమించి తగిన వేతనములు నిర్ణయించాలి. శిక్షణా విధానములో, ఆయా తరగతులకు తగిన సంగీతపాఠ్య గ్రంథములను వ్రాయించి ప్రచురించాలి; ప్రతి విద్యాలయములోనూ, విధిగా కొన్ని సంగీత గ్రంథాలయము స్థాపించాలి ఈ పంచసూత్ర ప్రణాళికను పాటించే ప్రభుత్వము అమలుపరచుటకు ప్రతి గ్రామమందును, పట్టణమందును సభలు జరిపి, తీర్మానములుచేసి, ప్రభుత్వ దృష్టి నాకర్షించుట అవసరము."

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు, మద్రాసు విశ్వవిద్యాలయ సంగీత శాస్త్రాచార్యులు శ్రీ పి సాంబమూర్తి గారు పంపిన శుభ సందేశాలను శ్రీ సీ చక్రవర్తిగారు చదివి వినిపించారు

శ్రీ సాంబమూర్తిగారు తమ సందేశంలో యిలా పేర్కొన్నారు

"ఆధునిక యుగంలో కృతికర్తలలో అగ్రగణ్యుడయిన శ్రీ త్యాగరాజ జన్మదిన మహోత్సవాలను ఆంధ్రరాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో రాష్ట్రావతరణ అయినతర్వాత ప్రతి సంవత్సరం జరుపనిశ్చయించుట శుభప్రదం అది చాల ఉచితమైననిర్ణయం మూడవరోజుకి భగవంతుడు ప్రసాదించిన వరములలో శ్రీత్యాగరాజు ఉత్తమోత్తములు. ఈ ఉత్సవములలో ఆంధ్రదేశపు సంగీతంలో నూతన శకారంభం కాగలదని ఆశిస్తున్నాను ఉత్సవాలు జయప్రదంగా జరుగుగాక."

శ్రీ విస్సా అప్పారావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు

"త్యాగరాజు జన్మించి నేటికి 187 ఎండుఅయింది. ఇంతవరకూ, ఆంధ్రదేశంలో త్యాగరాజు జయంతి అచ్చటచ్చటా పక్షత్తుగాజరుగుతున్నది ఇకమీదు ఉత్సవాలను కొద్దగా జరుపవలెనని, ఏటేటా దేశమందొక చోట ఆంధ్రులందరు చేరి జరుపవలెనని ఉద్దేశ్యముతోనున్నారు మీఆశయము నిర్విఘ్నముగా నెరవేరి జయప్రదం కాగలదని నానమ్మకం

త్యాగరాజులవారు 1847లో పుష్యబహుళపంచమినాడు నిర్యాణము పొందారు వారిసమాధి తిరువయ్యారులో ఉన్నది అది శిథిలముకాకుండ దానిని బాగాపెంచి పెద్దకట్టడముగా నిర్మించుభాగ్యము కీర్తిశేషురాలైన తెంగుళూరు నాగరత్నమ్మకు లభించినది

ఆమె సర్వస్వము ధారాదత్తంచేసి, ఏటేటా వైభవముగా ఆరాధన మహోత్సవము జరుగుటకై అన్ని ఏర్పాట్లు చేసినది. ఆమె ప్రోద్బలము చేత నే 1925 లో ప్రప్రథమమున ఆరాధనోత్సవములు ప్రారంభమై చాలా ఉత్సాహవంతంగా కొనసాగుతున్నది.

అందుచేత ఈకార్యము జయప్రదముగా మనము సాగించదలచినంటే, ధనము, భక్తి, స్థిరమైనఏర్పాటు, కలిమందలి సంగీత విద్వాంసులందరి ఉత్సాహ పూరితమైన తోడ్పాటు ఎంతో అవసరము

ఇప్పాళ్ళ వరకు ఆంధ్రులమైన మనము సంగీత విషయములో చాలా వెనుకబడియున్నాము. కారణములు వెదకుటలో లాభములేదు సంగీత విద్యను సర్వవిధముల వృద్ధిలోనికి తెచ్చినవారు ఆంధ్రులని జ్ఞాపకము తెచ్చుకోవలసియున్నది ఆంధ్ర, ద్రవిడ, కర్ణాటక భాషలలో నేటికి నిలచియున్న గేయ రచనలలో శ్రీ తాళ్ళపాకవారి సంకీర్తనలు స్రుచిన్నములు. 15 వ శతాబ్ది నుండి శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు సంకీర్తనా పితామహుడు వారి కుమారుళ్ళు తిరువెంగళయ్యగారు వేలాది కీర్తనలు వ్రాసి రాగి శేషులమీద చెక్కించి తిరుమలలోని తాళ్ళపాకవారి 'అర'లో ఉంచిరి వీరి కీర్తనలు అధ్యాత్మ కీర్తనలని, శృంగార కీర్తనలని రెండు విధములు. వీరు భక్త్యావేశముతో గజ్జలు కట్టుకొని, వైష్ణవ సంప్రదాయముతో చిరుతలు, తంబురాలతో ఊర్ధ్వపుండ్రములతో పాడి ఆడిరి. వీరే భజన కూటములకు మూలపురుషులు. వీరి తరవాత పదిహేడవ శతాబ్దములో శృంగార కీర్తనలకు వన్నెయు వాసియుకల్పించి నాయికా నాయికా భావములను చిత్తవృత్తులను అవస్థలను రసవంతముగా అభినయానుకూలముగా జానుతెలుగులో వ్రాసి, రక్తిరాగములతో పాడి వాటికి స్వరూపమును చిత్రించి సాహిత్యమునకంటె సంగీత మున కు ప్రాధాన్యము కల్పించిన సంగీత సాహిత్య జేత్తి బాగ్గేయకారుడు, లోకజ్ఞుడు, భక్తుడు యైన క్షేత్రయ్య కూడ ఆంధ్రుడే ఈతని తరువాతి 18-వ శతాబ్దంలో జన్మించిన వాగ్గేయకారులలో అగ్రగణ్యుడని పేరొందిన శ్రీ త్యాగరాజస్వామియు ఆంధ్రుడే అన్నమాచార్యులవారి అధ్యాత్మిక కీర్తనలకు ఈయన ప్రాణమునుపోసి సంగీతసుధను పూరించి సంగీత శిల్పచాతుర్యము నవనవరీతుల కల్పించి, అత్యద్భుతంగా కృతులను సృష్టించిరి. స్వతంత్ర మధు బుద్ధిచాతుర్యమునుజూపి నూతన రాగముల నవనవములు సృష్టించి మూలపడియున్న హరికాంభోజి, ఖరహరప్రియములు రాగములకు నూతనచైతన్యమును కల్పించి సంగీత శాస్త్రమును విస్తృతము చేశారు. సాహిత్యమును సంకళ్ళలో బడియున్న సంగీతమునకు ఆనందమయమగు స్వేచ్ఛను కల్పించారు పాతసంప్రదాయమును పోషించుటయేకాక నూతనపోకళ్ళకు దారి తీసెను

సుప్రసిద్ధమగు అన్ని రాగములలోను త్యాగరాజస్వామికి అందనిపోకళ్లు లేవని చెప్పవచ్చును. రాగవర్ధనికి చెప్పిన శాస్త్రమార్గమును ఒక్కొక్క రాగములోను - ఖరహర ప్రియ. తోడి మొదలగు వాటలో అనేక కృతులను చెప్పి-రాగ సంచారమతము లక్ష్యరూపమున సృష్టించెను. ఈ రాగ విన్యాసమును చిత్రచిత్రతరీతులలో జాపుటయను క్రియనే మనము సంగతులు అని అంటున్నాము. త్యాగరాజాగారి సంగతులను చేయుటయను నూతన విషయమును సృష్టించినవారు. ఇంతేగాక ఈ సంగీత విద్యాసమందలి రాగభావములతో తులతూగునట్లు భావయుక్తమగు సాహిత్యములను వ్రాసి రాగభావము, సాహిత్యభావము ఏకమగునట్లు చేసి తెలిసి పాడువారికి, వినువారికి బ్రహ్మానందమును కలుగుజేయు కృతులను సృష్టించారు ఎందుజాగిబాడో, కాలు పైయున్నా నే, చక్కని రాజమార్గము లుండగ, మొదలైన పన్నెండు కార్యాణములు. అనేకములగు నీతులను, లోకానుభవములను, చారిత్రాత్మకమగువిషయములను సంగీత మర్మములను, కృతులలో చిత్రించారు ఆయన జీవితఘటనములను తెల్పు ఆత్మకథ మూర్ఛితములగు కృతులను రచించారు. ఈ తడు భక్తయోగి, జ్ఞానయోగి, సాధకుడు, విరాగి, అన్నింటికంటె ఎక్కువగా జాతీయవాది కడు. జాతీయోపదేశచేత మోక్షమార్గమును పొందిన మహాపురుషుడు. అధ్యాత్మ తత్వవేత్త కూడాను "ద్వయితము సుఖమా అద్వైతము సుఖమా" "ఎవరని నిర్ణయించిరి రా, విన్నాట్లాడాధించిరి రా మొదలగు కృతులు వేదాంత భావగర్భితములు త్యాగరాజు కృతులలో పర్యావసనచక్రవరము కనిపించును అందు చేతనే వీరి కృతులను "త్యాగోపనిషత్తని" పెద్దలు చెప్పుదురు.

భారత ప్రభుత్వమువారు సంగీత సాహిత్య విద్యాపరయములగొప్ప తనమును అని మన సంస్కృతిలోట్టు ప్రతిబింబములో, వాటిని ఉద్ధరించి వృద్ధిచేయుటలోగల దేశగౌరవము, క్షేమలాభములు పూర్తిగా గ్రహించి సంగీతనాటక అకాడమీని ఢిల్లీలో నేలకొలిపి సంగీత ఉత్సవమును జరుపుచు విద్వాంసులను సన్మానించుచున్నారు అనేక విషయములలో కార్యమును నడప దలచియున్నారు. మరియు దీనితోపాటు రాష్ట్రప్రభుత్వములవారిని వారి వారి పరిస్థితులకు తగినట్లు రాష్ట్రఅకాడమీలను నిర్మించుకొమని ఆదేశించియున్నారు. కొద్ది దినములక్రిందట నే అట్టి ఏర్పాటు చేయుటకై మద్రాసు రాష్ట్ర ఆర్థిక మంత్రి యాజమాన్యమున ఒక సభజరిగినది. అట్టి ప్రయత్నమును చేయుటకు ఒక ఉపసంఘమును నియమించమని తీర్మానించి యున్నారు. అట్లే మనమున్నూ ఈసభలో ఒక తీర్మానమును చేయవలసియున్నది అట్టి సంగీత నాటక అకాడమీ దేశమంతకు ఒకటై ప్రభుత్వమువారి పర్యవేక్షణ క్రింద, వారి సహాయముతో పని జరుగగలదు. ఆంధ్రులయొక్క సంగీత, నాట్య నాటకకళల నుద్ధరించి, ఇట్టి జయంతులు, వర్ధంతులు నడిపి పరిశోధనలు చేసి కళానిలయమును నెలకొల్పి ఎన్నో కార్యములు చేయవలసియున్నది అట్టిసంస్థ శాశ్వతముగా నెలకొని దేశాభ్యుదయమునకు తోడ్పడుగాక! ఈయూర వారివారి శక్త్యానుసారముగా స్థానికసంస్థలు నెలకొల్పి నాటి కార్యములను శ్రద్ధగా జరుపుకొని సంగీత విద్యను ఇంటింటవ్యాప్తిని పొందింపుగాక!

టెలిగ్రాఫ్, వైర్లెస్ టెక్నికల్ ఉపశాఖ

మదాస్ నుంచి కర్నూలుకు మార్పు

కర్నూలు, మే 8: మద్రాసులోని పోస్టుమాస్టరు జనరల్ కార్యాలయంలో ప్రస్తుతం వుంటున్న ఆంధ్రరాష్ట్రశాఖ మెయిల్స్ వైర్‌లెస్ టెక్నికల్ అండ్ టెలిగ్రాఫ్ ట్రాఫిక్ విభాగాలను ఈ వేళ ఎత్తివేశారు.

ఈ పట్టణంలోని ఆంధ్ర పోస్టల్ సర్కిల్ డైరెక్టరు కార్యాలయం సమీపంలోని గద్వాల్ భవనంలో పైన పేర్కొనబడిన కార్యాలయాలు సుమారొక వారం రోజులలో ప్రారంభించబడుతవి.

ఆంధ్రపోస్టల్ సర్కిల్ డైరెక్టరు కార్యాలయోద్యోగులలో నూటికినుమారు 45 మంది ప్రస్తుతం మద్రాసులో పని చేస్తున్నారు మిగతా పోస్టల్ సర్కిల్ కార్యాలయాలు కిందటి అక్టోబరు నుంచీ ఇక్కడ పనిచేస్తున్నవి.

ఆసియా సమస్యల పరిష్కారం

జన సంఘ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, మే 8 అఖిలభారతీ జన సంఘ కార్యవర్గంవారు ఇవాళ సమావేశమై కొలంబోలో ఆసియా ప్రధానులు చేసిన నిర్ణయాలను బలపరుస్తూ తీర్మానించారు

దక్షిణ ఆసియాలో ప్రజాస్వామిక రాజ్యాలకు తగిన అవకాశమిస్తే, నేడు అప్రతిహతంగా నిలిచిన వలసరాజ్యాలు అనేకం కూలిపోయి అంతర్జాతీయ సంఘర్షణల మధ్య సమన్వయం కుదిర్చి, పరిష్కరించగల నూతన రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక విభాగాలను రూపొందించగలరని వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

పాక్ అమెరికా సైనిక సంధినీ, విదేశీయులబలగ విభాగాలను గర్హిస్తు మరి రెండు తీర్మానాలు చేశారు

బలగల విలీనానికి తగిన చర్యలు తీసుకోమని ప్రభుత్వాన్ని కోరారు.

జెనీవాలో తొమ్మిది రాజ్యాల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

న్న ప్రయత్నాలను ఇండోనీషియా ప్రతిఘటిస్తున్నంతవరకూ, ఆసియా దేశాల సంబంధాలను దృఢపరచటానికి ప్రయత్నిస్తున్నంతవరకూ ఇండోచైనాలో శాంతిస్థాపనకు ఇండోనీషియా యాకృషి చేసినట్లేనని ఆయనఅన్నారు

జెనీవాలో ఇండోచైనా శాంతివాది నిరశనవ్రతం

తన దేశానికి శాంతిని సాధించే ఉద్దేశంతో అరు రోజులనుంచీ హోసాంగ్ తిరెంట్ అనే ఇండోచైనా శాంతివాది ఇక్కడ నిరశనవ్రతం సాగిస్తున్నాడు ఈ వేళ వైద్యులు అతడి పరిస్థితికి ఆందోళన వెల్లడించారు. తాను 8 రోజులు మాత్రమే బతగ్గలనని ఆయన దీక్ష ప్రారంభించేముందు అన్నారు.

ప్రత్యేక వివాహాల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

—న్యాయమంత్రి విశ్వాస్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 8: ప్రత్యేక వివాహాల బిల్లుని రాజ్యసభ ఇవాళ ఆమోదించింది. అయితే ఈ బిల్లు ప్రజాసభకు వెళ్లి తరువాత, అక్కడ, తమకి ఆమోదయోగ్యంకాని సవరణలు ఎన్ని జరుగుతాయోనని రాజ్యసభ సభ్యులు కొందరు అనుకున్నారు.

న్యాయమంత్రి సి సి బి శ్వాస్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, యీ బిల్లు పురస్కరించుకుని పెళ్లిచేసుకోదలచే యువతీయువకులంతా, తమ బాధ్యత గుర్తెరిగి, ఆత్మనిగ్రహంతో, ఋజువర్తనులై మెలగాలనీ, వీరు సక్రమంగా ప్రవర్తిస్తే, ఈ బిల్లుని దేశవ్యాప్తంగా నిర్బంధంగా అమలు చేయాలని ప్రజలు కోరగలరనీ, అటువంటి ఉజ్వలదినం తొందరగా చూడనేకపోయినా, ఈనాడు అది ఊహించుకొని, ఆశిస్తున్నానని ఉద్ఘాటించారు

ఈ బిల్లు ప్రకారం వివాహమాడే స్త్రీ పురుషులలో, వివాహకాలం నిర్ణీతమైనా, ఏ ఒకరికైనా సాంప్రదాయిక మైన సుఖవ్యాధులు వుంటే ఈ వివాహం నిషేధించాలని కోర అంశాన్ని 25 వ క్లాజునుంచి తొలగించారు.

ఇటువంటి అంశం, విడాకులుఇచ్చుకోడానికి కారణ మవాలికాని, వివాహం నిషేధించడానికి కాదు అని ఒక కాంగ్రెసు సభ్యుడు చేసిన సూచనకు న్యాయమంత్రి అంగీకరించారు

పరస్ప

వనమహోత్సవానికి ఏర్పాట్లు

కర్నూలు, మే 8 వచ్చే జూలై నెలలో రాష్ట్రమంతటా వనమహోత్సవం జరపడానికయ్యే ఖర్చులకుగాను ప్రతిజిల్లాకలెక్టరుకూ వెయ్యిరూపాయలను ఆంధ్రప్రభుత్వం మంజూరు చేసింది.

హైద్రాబాదు, విజయవాడ
మద్రాసు స్వాగతం

కవిరాజ్ పండితి దుర్గాదత్తిశర్మ, వైద్యవాచస్పతి ప్రపంచ ప్రఖ్యాతి నవరత్నకల్ప' కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్యపట్నాలకు ప్రతినెలవెళ్లేదరు

పంచ్రదేశాలు, గంటలు

తాజ్ మహల్ హోటల్, 88, అప్పుపిళ్లు వీధి, పికింద్రాబాదు ఫోన్ 7474
ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలు
వెల్కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీ నగర్, విజయవాడ-2 ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలు
అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు-2 ఫోన్: 86923
ప్రతినెల 14, 15 తేదీలు
ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు
సా॥ 4 నుండి రా॥ 7-30 వరకు,
వారిని స్వయముగా కలుసుకొని వైద్య సలహాపొందుడు

కార్యక్రమం తు. వ తప్పకుండుటకై విమానములో ప్రయాణము చేయుడు

"నవరత్న కల్ప" వాడండి

నవరత్నములు, తత్వములు, ముత్యములు, పగడములు, వజ్రాలు, గోమేధికము నీలము, పిరమిడ్, వగైరా కొమ్మిది విలువగల రాళ్లు గలసినది

గుండె జబ్బులకు	పిచ్చికి
నరములు బలహీనతకు	అతిమూత్రమునకు
అజీర్ణ వ్యాధులకు	మూర్ఛకు
రక్తవిషములకు	మొటలు, ఉబ్బసం

శాశ్వతముగా పోవుటకు వాడండి ఆరోగ్యముచేకూర్చినదానికి దీని కిదియే పోటీ

ఢిల్లీ, బెంగుళూరు, కొయంబత్తూరు, సేలం, ఉదకమండలం, కొట్టాయం, క్విలా, & ఎర్నాకులం క్యాంపుల అడ్రసు అక్కడ వివరములకు వ్రాయండి

The Manager NAVRATNA KALPA PHARMACY Jullundur City (India)
Grams: 'Navratna' Phone 401

కుష్ఠ * బొల్లి

వగైరా చేమామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స, క్యాట్ జానుఉచితం సలహాకు జి. వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) "భాస్కర ఆశ్రమము" గోపాలపురం, తూ. గో జిల్లా

ప్రకటన

మంగళగిరి (గుంటూరుజిల్లా)లో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను తమ స్వంతి బాధ్యతపై విక్రయించుటకు శ్రీ నీలి నరసింహారావుగారిస్థానే శ్రీ కీలం లక్ష్మీ నారాయణగారిని 1-5-54 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక

'హైద్రాబాదును కేంద్రం తీసుకోదు'

బందరు స్వాగతసభలో శ్రీ చెన్నారెడ్డి అభిభాషణ

(స్వకీయవిలేఖరి)

మచిలీపట్టణం, మే 8 "కూర్చునంటి 'సి' తరగతి రాష్ట్రాలను రద్దుచెయ్యాలని కేంద్రప్రభుత్వమే తలపెటటం వల్ల, హైద్రాబాదు నగరాన్ని కేంద్ర ప్రభుత్వం 'సి' తరగతి రాష్ట్రంగా నిర్మించటం జరగదు హైద్రాబాద్ నగరం భవిష్యత్ విషయంలో ఎవరూ భీతిచెందవలసిన పనిలేదు హైద్రాబాదు నగరం చుట్టుప్రక్కల నూరు మైళ్ళవరకూ ఆంధ్రులదే కావటంవల్ల దానిని విశాలాంధ్రలో విధిగా చేర్చక తప్పదు హైద్రాబాదు నగరాన్ని మరాఠీలు గానీ, కన్నడులు కానీ కోరరు" అని బందరు పురపాలక సంఘం చేసిన పౌరసన్మానానికి సమాధాన మిస్తూ ఇవాళ ఉదయం హైద్రాబాదు వ్యవసాయ శాఖా మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు స్పష్టీకరించారు.

హైద్రాబాదు వ్యవసాయ శాఖా మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెజర్ల గోపాలరెడ్డిగారితో కలిసి ఇవాళ ఉదయం మునిసిపల్ భవనానికి విచ్చేశారు ఛైర్మన్ కోళ్ళపర్తి పరసింహా రావుగారు శ్రీ చెన్నారెడ్డి గారికి పౌరసన్మాన పత్రాన్ని సమర్పిస్తూ తెలంగాణా, రాయలసీమ, సర్కార్ విభాగాలుగా ఆంధ్రులు భిన్నాభిన్నం చేయబడారనీ, ఆంధ్రులంతా ఒకే ఒక రాష్ట్రంగా ఏర్పడాలనీ అన్నారు.

మంత్రి చెన్నారెడ్డిగారు పౌరసన్మానానికి సమాధానమిస్తూ విశాలాంధ్రోద్యమంవల్ల, పోలీసుచర్య తర్వాత హైద్రాబాద్ లోని ఆంధ్రఉద్యోగుల ప్రవర్తనవల్లా తెలంగాణా ఆంధ్రులు మిమ్మల్ని అనుమానిస్తున్నారనీ, సర్కార్ ఆంధ్రులు తెలంగాణా ఆంధ్రులతో సౌహార్దతను పెంపొందించటానికి కృషిచెయ్యాలనీ, విశాలాంధ్రోద్యమ వాయకులు హైద్రాబాద్ మంత్రివర్గంలోని ఆంధ్ర మంత్రులను విమర్శిస్తున్నారనీ, హైద్రాబాద్ బహుభాషాప్రాంతమనీ, అక్కడకన్నడులు, మరాఠీలు, తెలుగువారు కలరనే సంగతి వారుగుర్తించాలనీ, ఆంధ్ర మంత్రులు ఏమైన పొరపాటుచేస్తే హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్‌లోలో అసంతృప్తి చెలరేగుతుందనీ వివరించారు.

ఛేర్మన్ పరసింహారావుగారు కృతజ్ఞతాభి వందనములతో సమావేశం ముగిసింది

అదిలాబాద్ జిల్లాపై మహారాష్ట్రుల కన్ను

బొంబై, మే 7: మధ్యప్రదేశ్‌లోని మరాటీ మాట్లాడే ప్రాంతాలను ఆనుకునిఉన్న హైద్రాబాద్ లోని మరాటీ మాట్లాడే ప్రాంతాలనీ, ఖాండేష్ జిల్లాలో కొంత భాగాన్ని, మహా విదర్భకు కలపాలని (ద్వితీయ మరాటీప్రాంతం) మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి బీర్జులాల్ బియానీ ఇవాళ అన్నారు.

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, మహా విదర్భలో ఈ రెండు ప్రాంతాలుండాలని ఆయన అన్నారు.

1. మధ్య ప్రదేశ్ లో మరాటీ మాట్లాడే 8 జిల్లాలు. 2 హైద్రాబాదులోని అదిలాబాద్, పర్భణీ, నాందేడుజిల్లాలు. 3. ఖాండేష్ జిల్లా (బొంబై) లోని కొన్ని గ్రామాలు

హైదరాబాదులోనూ బొంబాయిలోనూ ఇంకా మిగిలిఉంటే మరాటీ ప్రాంతాలతో మరొక మరాటీరాష్ట్రం ఏర్పరచాలని కూడా ఆర్థికమంత్రి బియానీ అన్నారు.

ఏకీకృతమహారాష్ట్రంపట్ల తన వైఖరిని వివరిస్తూ "మేము అందరం సంయుక్త కుటుంబంగా ఉండెము. కాని, ఒక వ్యవస్థలో భాగస్థులుగా ఉంటాం" అన్నారు

బొంబైనగరం గురించి మాట్లాడుతూ ఆ నగరంలో రెఫరెండం జరపవలసిన అవసరం లేనేలేదనీ, బొంబై తీసుకోడానికి మరాటీలకు పూర్తిహక్కు వుందనీ ఆయన చెప్పారు.

ఖద్దరు అభివృద్ధి శాఖోద్యోగి

కర్నూలు, మే 8: ఏలూరులోని గ్రామపంచాయితీ శాఖ డిప్యూటీ డైరెక్టరు పదవికి తిరిగి ఖద్దరు అభివృద్ధి శాఖాధికారి పదవిగా నిర్ణయిస్తూ ఆంధ్రప్రభుత్వం ఉత్తరువులిచ్చింది ఖద్దరు అభివృద్ధిశాఖాధికారి ప్రధాన కార్యాలయం కర్నూలుకు తరలించబడుతుంది.

న్యాయమూర్తి పదవి నుంచి సత్యనారాయణరావుగారివిరమణ

హైకోర్టు వీడ్కోలు సభలో ప్రశంసలు

మదరాసు, మే 8 మదరాసు హైకోర్టు న్యాయమూర్తి పదవినుండి విరమిస్తున్న శ్రీ ప్రత్తిపాటిసత్యనారాయణరావుగారి సేవను ప్రస్తుతిస్తూ ఆంధ్ర అడ్వకేటు జనరలు, మదరాసు అడ్వకేటుజనరలు నిన్న వేరువేరుసెలవులకుపూర్వం అఖరిరోజున వీడ్కోలు ప్రసంగాలు చేశారు.

న్యా॥ సత్యనారాయణరావుగారుతన 7 యేండ్ల ఉద్యోగకాలంలో న్యాయవాదులు, పోదరన్యాయమూర్తులు తనయెడ చూపిన అభిమానానికి కృతజ్ఞతను తెలియజేస్తూ మదరాసు హైకోర్టు అవాదినుండి సెలకొల్పియున్న గొప్ప ప్రమాణములను ఆచారములను రక్షించడం అవసరమని అన్నారు న్యాయశాఖ క్రిందిఉద్యోగులు కొంతబద్ధకించి పనిఊరక చేర్చుకొని ఉంచుకోడం యిటీవల కన్పిస్తున్నదని అది జరగకూడదనని వారు హెచ్చరిక చేశారు

కోర్టుహాలు న్యాయవాదులతో క్రిక్కిరిసియుండినది

మదరాసు అడ్వకేటు జనరలు శ్రీ వి. కె. తిరువేంకటాచారిగారు 7ఏండ్లు న్యాయమూర్తిపదవి నిర్వహించిన శ్రీ సత్యనారాయణరావుగారికి వీడ్కోలు తెలుపుటకు తామంతా సమావేశం కావడం జరిగినదని అన్నారు. శ్రీ సత్యనారాయణరావుగారు జడ్జీ పదవికి రాకపూర్వం వారికి న్యాయవాద వృత్తిలో విస్తారంగా పని ఉండెడిది. న్యాయవాదులలో ప్రతివారికి ఆయన ఎదుట వాదించే అవకాశం కలిగినపుడు వారి గుణములు పారమును గ్రహించే యున్నారు వారు న్యాయవాదుల వాదనలను అతిచురుకుగా గ్రహించి న్యాయవాదులకు తగు విధముగ మర్యాద యిచ్చేవారని చెప్పారు

శ్రీ డి. నరసరాజుగారు ఆంధ్ర అడ్వకేటు జనరలు మాట్లాడుతూ శ్రీ పి సత్యనారాయణరావుగారు హైకోర్టు న్యాయమూర్తి పదవిని కడు ప్రశంసనీయముగా నిర్వహించి సేవచేశారని అన్నారు. వారు జడ్జీకాకముందు న్యాయవాద ప్రముఖులలో నొకరైయుండినారని, తను పరియని సమ్మిళితమైయుంటును న్యాయమూర్తి భావానికి కొంత ప్రతికూలంగా ఉండినను ధైర్యముగా చెప్పి సాధించుకోగల వాదనాశక్తి ఆయనకు ఉండెనని శ్రీ నరసరాజుగారు అన్నారు.

న్యా॥ సత్యనారాయణరావుగారు బదులు చెబుతూతనయెడలఉత్తమఅడ్వకేటు జనరలులు పలికినప్రియవచనములకు వందనములు తెలిపి యిలాఅన్నారు జడ్జీగా 7 యేండ్లు పనిచేయడం దీర్ఘకాలమే అనవలెను. ఈనాడు ఉద్యోగకాలములో నేను, బాధ్యత కలిగిన న్యాయమూర్తి పదవిని న్యాయవాదుల ప్రశంసకు పాత్రమగు విధముగ సాధించుగల్గినందుకు సంతసిస్తున్నానన్నారు దేవునిధియంతో తప్పయితరుల భయమే మీ పెట్టుకోకుండా తనశక్తి కొలది తన పదవీ నిర్వహణకు తాను ప్రయత్నించినటులశ్రీ సత్యనారాయణరావు గారు చెప్పారు వారు అక్షీసు సిబ్బంది వారి కొసగి సహకారమునకు వందనములు తెలియజేశారు.

గంగాదేవి పాలెముకు అదనపు పోలీసు బలం

కర్నూలు, మే 7. కడపజిల్లా పులివెందల తాలూకా ఆగడూరుగ్రామం శివారు గంగాదేవిపాలెం కల్లోలపరిస్థితులలో వున్నట్లు తెలిసినందున అక్కడ అదనంగా పోలీసు దళాలను నియమించుతూ ఆంధ్రప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది. ఈవిషయాన్ని వివరించుతూ ప్రభుత్వ మొక ప్రకటన చేసింది. పోలీసు చట్టంలోని 15-వ నిబంధన ప్రకారం యీనెల 10 వ తేదీనుంచి ఆరు నెలలపాటు అదనపు పోలీసుదళాలు ఆ గ్రామంలో ఉంటవి జిల్లా మేజస్ట్రేటు నిర్ణయించేమేరకు ఆ గ్రామస్తులే ఆ పోలీసుదళాలకు అయ్యే ఖర్చులను భరించవలసి వుంటుంది. స్వ వి.

నియోజకవర్గాలు 12-న మంత్రివర్గ పరిశీలన

కర్నూలు, మే, 8: ఆంధ్రలో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన గురించి డిలిమిటేషన్ కమిషన్ వారు చేసిన ప్రతిపాదనలు ఇటీవల ప్రకటించబడినవి. ఆప్రతిపాదనలను ఈసారి జరిగే సమావేశంలో మంత్రివర్గం పరిశీలించుతుందని తెలుస్తున్నది ఈనెల 12-వ తేదీన మంత్రివర్గం వాల్తేరులో సమావేశమవుతుంది (స్వ. వి.)

కాందిశీకఆస్తిస్వాధీనానికి భారతప్రభుత్వనిర్ణయం

న్యూఢిల్లీ, మే 7 భారతదేశంలోని కాందిశీక ఆస్తిని స్వాధీనం చేసుకొని దానిని నిరాశ్రయులకు పాక్షిక పరిహారంగా ఇవ్వటానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందనీ, ఈ విషయాన్ని పాక్ ప్రధానమంత్రికి తెలియచేయబోతున్నదనీ పునరావాసశాఖ మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఇవ్వాళరాజ్యసభలో వెల్లడించారు నిరాశ్రయుల కివ్వవలసిన పరిహారం పూర్తి పైసలా పాకిస్తానుతో సంతృప్తికరమైన ఏర్పాటు చేసుకున్నమీదట జరుగుతుందన్నారు. ఈ నిర్ణయంతో మనదేశంలోని కాందిశీక ఆస్తి చట్టం అమలు తగ్గిపోతుందని కూడా అన్నారు.

జైన్ ప్రకటన తర్వాత ప్రశ్నావళులకు వివరించబడింది.

మతాదాయాల కమీషనరు

తిరుపతికిరాక

తిరుపతి, మే 7 హిందూ మతాదాయ, ధర్మాదాయాలశాఖ కమీషనరు శ్రీ ఆర్ వెంకటరెడ్డిగారు తిరుమలైనుంచి నిన్న ఇక్కడికివచ్చి ఈ పట్టణంలోని దేవాలయాలనూ, దేవస్థానం కార్యాలయాలన్నీ చూచారు శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విద్యాకేంద్రంవారి యాజమాన్యాన నిర్వహించబడుతున్న వేదపాఠశాలనూ మతశిక్షణ పాఠశాలకు శ్రీ వెంకటరెడ్డిగారు ప్రాకారభోత్సవం చేశారు. ఆ సందర్భంలో ఆయన ఇలా అన్నారు.

"వేదవిద్యార్థుల్లో ఉపాధ్యాయులకు ఈ విధంగా హిందూ మతబోధన చెయ్యాలని తిరుపతి దేవస్థానంవారు సంకల్పించడం సమంజసంగా ఉన్నది. మనది మతంలో నిమిత్తంలేని ప్రభుత్వం కనుక ప్రభుత్వమే యీ పనిచేసే వీలులేదు. మతప్రచారం చెయ్యడం దేవాలయాల నిర్వహణా సంస్థల విధి మనమతంపట్ల శ్రద్ధాసక్తులను పునరుద్ధరించే గొప్ప ఉద్దేశంతో యేర్పాటు ఈ పాఠశాలను నిర్వహించాలి."

తిరుపతిదేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి అన్నారావుగారు వెంకటరెడ్డిగారి వెంట ఉండి తిరుమలలోను తిరుపతిలోనూ దేవాలయాలన్నింటినీ ఆయనకు చూపించారు.

తిరుమలలో చాలా అవకాశాలున్నవి. విశ్వవిద్యాలయంయొక్క శాఖను గాని లేదా మతకార్యాలయాలనైనా అక్కడ ఏర్పాటుచేయవచ్చునని వెంకటరెడ్డిగారు పత్రికావిలేఖరులతో అన్నారు. తిరుమల-తిరుపతి ప్రముఖ కేంద్రంగా రూపొందే విషయంలో ప్రజలూ ముఖ్యంగా పురపాలకసంఘంవారూ, తిరుపతిదేవస్థానంవారూ సహకరించాలన్నారు.

ఈవేళ సాయంకాలం వెంకటరెడ్డిగారి గౌరవార్థం విందు జరిగింది. ఈ సందర్భంలో జరిగినసభలో పైర్మన్ గురువారెడ్డిగారు వెంకటరెడ్డిగారిని పుష్పమాలాలంకృతునిచేసి ఆంధ్రప్రభుత్వ మతాదాయ, ధర్మాదాయాలశాఖ కమిషనరుగా నియుక్తులైనందుకు వెంకటరెడ్డిగారి నభినందించారు. ఆ తరువాత ఎమ్. వెంకటకృష్ణమాచారిగారు ప్రసంగిస్తూ వెంకటరెడ్డిగారు మతాదాయాలశాఖ కమీషనరుగా ఉన్న కాలంలో దేవాలయాలు బాగుపడగలవని ఆశిస్తున్నామన్నారు. వి. శంకరయ్యగారుకూడా ప్రసంగించిన తరువాత వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ సమస్యానికి కృతజ్ఞతచెప్పారు. గతంలో జరిగిన పనులను విమర్శించి ప్రయోజనంలేదు. పరస్పర సహకారంతో మనమే అన్నీ సరిదిద్దుకోవాలి తిరుపతిలో విశ్వవిద్యాలయం నెలకొల్పడం మిగతా దేశానికంతటికీ మార్గదర్శకంగా ఉన్నది అనికూడా ఆయన అన్నారు.

ప్రభుత్వప్రధానకార్యదర్శి

కర్నూలు, మే 8: ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డిగారు ఇక్కడి నుంచి రేపు వాల్తేరు వెళతారు. ఆంధ్ర శాసనసభా సమావేశం సందర్భంలో రెవిన్యూ, న్యాయ పబ్లిక్ వర్క్సు శాఖల కార్యదర్శులు కూడా వాల్తేరు వెళతారు (స్వ వి)

సైనికులు, నావికులబోర్డు

కర్నూలు, మే 8 ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా సైనికులు, నావికులు, వైమానికుల బోర్డు నేర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఆంధ్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది ఈ బోర్డుకు ఆంధ్ర గవర్నరు పోషకులుగా వుంటారు దక్షిణ సైన్యాధికారి ఉపపోషకులుగా ఉంటారు. ప్లానింగు ఆరోగ్య శాఖల మంత్రి డి. సంజీవయ్యగారు అధ్యక్షుడుగా వుంటారు.

ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా ఉద్యోగ సౌకర్యాల పునరావాసశాఖ డైరెక్టరు నియమించబడేవరకూ సుప్రా సురాష్ట్ర సైనికులు, వైమానికులు నావికులబోర్డు కార్యదర్శి ఆంధ్రబోర్డుకు కూడా కార్యదర్శిగా వుంటారు. ఈ బోర్డు కార్యాలయం ప్రస్తుతానికి మద్రాసులోని ఉద్యోగ సౌకర్యాల శాఖ డైరెక్టరు కార్యాలయంలో వుంటుంది

శ్రీ నృసింహ జయంతి

మదరాసు, మే 8: 1958 సం॥ మే నెల 16 వ తేది ఆదివారమున చెంగల్పట్టుజిల్లా, తిరువళ్ళూరు తాలూకా పేరంబాకం (పోస్టు) సమీపమున గల నరసింగపురం గ్రామాధిష్ఠాన దైవము శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి జయంత్యుత్సవము జరుపబడుతుంది

ఆ గ్రామంలో ఒక గొప్ప పురాతనమైన లక్ష్మీనృసింహస్వామి దేవాలయం కలదు అది ప్రస్తుతం శిథిలదశలో నుంటున్నది. ఈ దేవాలయం జీర్ణోద్ధరణ కైంకర్యమునకై భక్తజనులు వారి వారి శక్త్యనుసారము చందాలు యేరూపముగానైనను పంపి సహాయ పడవలయునని కోరబడుతున్నారు చందాలు శ్రీ అంక శాకాయణరావు (హేమే జరు) భక్తుడు నెం 17 ఉత్తర మాడ వీధి పైలాపూరు విలాసమునకు పంపవలెను.

క్రిమినల్ ప్రాసీజరు కోడ్ సవరణ బిల్లు

సెలెక్టుకమిటీ పరిశీలనకు నివేదించాలనే ప్రతిపాదనకు పార్లమెంట్ సమ్మతి

న్యూఢిల్లీ, మే 8 క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ సవరణబిల్లును సెలక్టు కమిటీకి ఉదహరించాలన్న హోంమంత్రి ప్రతిపాదనకు పార్లమెంటు నేడు సమ్మతించింది. ఈ బిల్లుపై రెండురోజులు చర్చ జరిగింది. 49 మంది సభ్యులుగల ఈ సెలక్టు కమిటీవచ్చే పార్లమెంటు సమావేశం మొదటివారం చివరిరోజుకి నివేదిక సమర్పించాలని ఆదేశించబడ్డది

క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ అంతటినీ పరిశీలించి, బిల్లులో కూడనకాక అవసరమయిఉన్న ఇతర అంశాలను కూడా బిల్లులో సెలక్టకమిటీ చేర్చాలన్న సవరణ ఆమోదించబడ్డది

రెండు రోజులపాటు పార్లమెంటు విదేశాంగ విధాన చర్చను జరపవచ్చునని, ఇది 15 వ తేదీన ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

హోం మంత్రి డా॥ కట్టూ యీ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ యీబిల్లు పరిధి సువిస్తృతంగా లేదని అనుకోనవసరంలేదనీ, దీనిపై చర్చకు సెలెక్టకమిటీకి ఇతోధిక అవకాశాలు ఇస్తామనీ, క్రిమినల్ ప్రాసీజరు కోడ్ లోని అంశాలకు సంబంధించిన సవరణలను కూడా కమిటీ పరిశీలిస్తుందనీహామీయిచ్చారు

మేజస్ట్రేటులు యీవాదు పరిపాలనా శాఖ చేతిలో కీలుబొమ్మలుగా ఉన్నారన్న విమర్శను ఖండిస్తూ నిజానికి పూర్వంకన్నా యీవాళే మేజస్ట్రేటులు తమఅధికారాలను, అవకాశాలను, అధికారాలను బాగానివియోగించుకొని విధులు సెరవేరుస్తున్నారనీ యీశాఖ నిజంగా గర్వకారణంగా ఉన్నదనీ మంత్రిగారు ఉద్ఘాటించారు

సేరస్థుల విచారణలో వారికున్న పదుపాయాలను కత్తిరించి వేశారన్న విమర్శలు ఆధారంలేనివనీ, నిజానికి నుద్దాయిపై సక్రమంగా న్యాయంగా విచారణ జరగాలన్న విషయంలో, సభ్యులందరికన్నా తనే యెక్కువ ఆకాంక్షించేవాడినని డా॥ కట్టూ నొక్కి చెప్పారు.

అసెసర్ల సహాయంతో విచారణ జరపడాన్ని రద్దుచేసి, జూరీ పద్ధతిని కొనసాగించాలని ఈ బిల్లు కోరుతున్నా, అసెసర్ల విధానం ఉంచాలా, తీసెయ్యాలా అనేవిషయంలో తుది నిర్ణయాలు, ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలకే వదలివేయబడినవనీ, అయితే, ఈ విషయంకూడా జాయింటు కమిటీకి ఉదహరించాలన్న వెంకట్రామన్ సవరణను తాను సమర్థిస్తానని ఆయన పేర్కొన్నారు.

అసలీకోడ్‌ని సవరించేవిషయం యావత్తూ ఒకలా కమిషనరుకు, అప్పగించాలనీ చటర్జీచేసిన సూచనను మంత్రి తోసిపుచ్చారు.

ఈతతంగం పెట్టుకుంటే ఇంకో ఆరేళ్లు ఆలస్యమవుతుందనీ, దీనిని వీలైనంతత్వరలో పరిశీలించి, అమలుచేయాలని తను ఆశ్రయిస్తుందున్నానని కట్టూ అన్నారు. దీనికేనా, కొన్ని సంవత్సరాలు శ్రమపడి, రాష్ట్రప్రభుత్వాలూ, జడ్జీలూ, న్యాయవాదులు, మొదలైనవారినుంచి సేకరించిన ఎన్నో వివరాలు ఆధారంగ, యీ బిల్లు సమగ్రంగా తయారైనదనీ అంశేకాని, హఠాత్తుగా పార్లమెంటు యెదుట ఈ బిల్లుని ఉంచలేదన్న విషయం తెలిసినదేనని ఆయన అన్నారు.

పోలీసులనీ, జడ్జీలనీ, న్యాయవాదులనీ పూర్తిగా సంస్కరించాలనీ, సభ్యులు చేసిన విమర్శల అంతర్యం తనకి అర్థంకాలేదని అంటూ, అసలు ఈ ప్రొసీజరు ఉండరాదని మీ అభిప్రాయమా అని సూటిగా ప్రశ్నించారు.

161 వ సెక్షనుప్రకారం, ఒకసాక్షి ఇచ్చిన మొదటి వాఙ్మూలాన్ని తిరిగి విచారణలో ఆ సాక్షినే ఎదుర్కొడానికి వినియోగిస్తారనీ, ఇప్పుడీ సెక్షను రద్దుచేసినందువల్ల వచ్చిపడే ప్రమాదం ఏమీలేదనీ ఆయన చెప్పారు

161-వ సెక్షను ప్రకారం తెస్తూ కాకట్టూ ఇలా అన్నారు.

ఒక నేరం జరగగానే కొందరు పౌరులవద్ద పోలీసు వాఙ్మూలంపుచ్చుకొంటారు. దరిమిలాను విచారణ సందర్భంలో సాక్షిచెప్పేదాన్ని తనమొదటి వాఙ్మూలంతో పోలుర్కొని కోరుకట్టెయ్యడానికి వీలుగా రికార్డుకెక్కించాలంటారు.

సాధారణంగా, ఒక నేరం జరిగి ఆరేడు నెలలకి కేసు విచారణకొస్తుంది. తళుగా, ఈ సాక్షి జాతి, కులం మతం, రాజకీయాలు, ఇరుగుపొరుగుల ధోరణులు మొదలుగా ఎన్నోవైపుల నుంచి బతికికి గురిఅవుతాడన్న సంగతి గుర్తుంచుకోవాలి.

"ప్రభుత్వోద్యోగులపై విమర్శలు దండిగాపూర్వకమైన నేరాలుగా పరిగణించాలన్న అంశాన్ని పలువురు విమర్శించారు. కాని పేటిపత్రికలలోవెలువడుతున్న విపరీతమైన విమర్శలవల్ల పరిపాలనా వ్యవహారాలకి ఆటంకం కలుగుతున్నందువల్ల ఈ చర్యతీసుకోక తప్పదు.

ఒక విమర్శపై దర్యాప్తు జరిగి, ఆ పైన ఉద్యోగిది తప్పని ఋజువయితే అతడు శిక్షించబడుతాడు ఉద్యోగి నిర్దోషి అని ఋజువైతే, యీవిమర్శ చేసిన రచయిత, ప్రచురణకర్త దండించబడుతాడు. ఇదే సేను కోరే న్యాయం"

బిలాసపూర్ విలీనం

బిల్లుకి ప్రజాసభ ఆమోదం

బిలాసపూర్ రాష్ట్రాన్ని హిందూచల ప్రదేశ్‌తో కలిపివేయాలనికోరే బిల్లుపై కొద్దిగా చర్చజరిగిన అనంతరం ప్రజాసభ యీబిల్లుని ఆమోదించింది దీన్ని రాజ్యసభ ఇదివరకే ఆమోదించింది.

ఈ బిల్లుపై చర్చలో బిలాస్‌పూర్ మహారాజా విలీనానికి పూర్తివ్యతిరేకత తెలిపారు. ప్రజలను అడగకుండా చేసిన పని అని విమర్శించారు బిలాస్‌పూర్ లోని 40 వేలమంది ప్రజలు విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఒకఅర్జీపై సంతకాలుచేసి ప్రభుత్వానికి పంపారు.

హోంమంత్రి చర్చకు జవాబిస్తూ బిలాసపూరు అసలే చిన్న రాష్ట్రమనీ, ధర్మాదాయశాఖ కమిషనరుకు, అప్పగించాలనీ చటర్జీచేసిన సూచనను మంత్రి తోసిపుచ్చారు.

ఈతతంగం పెట్టుకుంటే ఇంకో ఆరేళ్లు ఆలస్యమవుతుందనీ, దీనిని వీలైనంతత్వరలో పరిశీలించి, అమలుచేయాలని తను ఆశ్రయిస్తుందున్నానని కట్టూ అన్నారు. దీనికేనా, కొన్ని సంవత్సరాలు శ్రమపడి, రాష్ట్రప్రభుత్వాలూ, జడ్జీలూ, న్యాయవాదులు, మొదలైనవారినుంచి సేకరించిన ఎన్నో వివరాలు ఆధారంగ, యీ బిల్లు సమగ్రంగా తయారైనదనీ అంశేకాని, హఠాత్తుగా పార్లమెంటు యెదుట ఈ బిల్లుని ఉంచలేదన్న విషయం తెలిసినదేనని ఆయన అన్నారు.

పోలీసులనీ, జడ్జీలనీ, న్యాయవాదులనీ పూర్తిగా సంస్కరించాలనీ, సభ్యులు చేసిన విమర్శల అంతర్యం తనకి అర్థంకాలేదని అంటూ, అసలు ఈ ప్రొసీజరు ఉండరాదని మీ అభిప్రాయమా అని సూటిగా ప్రశ్నించారు.

161 వ సెక్షనుప్రకారం, ఒకసాక్షి ఇచ్చిన మొదటి వాఙ్మూలాన్ని తిరిగి విచారణలో ఆ సాక్షినే ఎదుర్కొడానికి వినియోగిస్తారనీ, ఇప్పుడీ సెక్షను రద్దుచేసినందువల్ల వచ్చిపడే ప్రమాదం ఏమీలేదనీ ఆయన చెప్పారు

161-వ సెక్షను ప్రకారం తెస్తూ కాకట్టూ ఇలా అన్నారు.

ఒక నేరం జరగగానే కొందరు పౌరులవద్ద పోలీసు వాఙ్మూలంపుచ్చుకొంటారు. దరిమిలాను విచారణ సందర్భంలో సాక్షిచెప్పేదాన్ని తనమొదటి వాఙ్మూలంతో పోలుర్కొని కోరుకట్టెయ్యడానికి వీలుగా రికార్డుకెక్కించాలంటారు.

సాధారణంగా, ఒక నేరం జరిగి ఆరేడు నెలలకి కేసు విచారణకొస్తుంది. తళుగా, ఈ సాక్షి జాతి, కులం మతం, రాజకీయాలు, ఇరుగుపొరుగుల ధోరణులు మొదలుగా ఎన్నోవైపుల నుంచి బతికికి గురిఅవుతాడన్న సంగతి గుర్తుంచుకోవాలి.

"ప్రభుత్వోద్యోగులపై విమర్శలు దండిగాపూర్వకమైన నేరాలుగా పరిగణించాలన్న అంశాన్ని పలువురు విమర్శించారు. కాని పేటిపత్రికలలోవెలువడుతున్న విపరీతమైన విమర్శలవల్ల పరిపాలనా వ్యవహారాలకి ఆటంకం ఉదహరించాలని వాణిజ్యమంత్రి కృష్ణమాచారిగారు ఇవాళ ప్రజాసభలో ప్రతిపాదన చేశారు.

రబ్బరుబోర్డు వ్యవహారాలకు పూర్తికాలం పనిచేసే అధ్యక్షుడు ఉపాధ్యక్షులను నియమించి, బోర్డుని వృద్ధిచెయ్యడానికీ, రబ్బరుపై సెస్సు వసూలు చెయ్యడానికి ఈబిల్లు అవకాశమిస్తుందని మంత్రిగారు చెప్పారు.

రబ్బరు ఉత్పత్తిదారులకు ప్రపంచ మార్కెట్ రేటుకన్న యిండియాలో కాస్త ఎక్కువగిట్టే యేర్పాటుచేశామనీ, ఉత్పత్తి రానురాను అభివృద్ధి చెందుతున్నదనీ, పరిశ్రమ బాగా వృద్ధి చెందేవరకు తమకు తృప్తిఉండదనికూడ మంత్రిగారు అన్నారు

బోర్డు మెంబర్లనుండి అధ్యక్షుని ఎన్నుకునే పద్ధతి రద్దుచేస్తామన్నారు.

పరిశ్రమ వృద్ధిసంగతి అలాఉంచి, అధికారాలను సర్వత్రా హస్తగతం చేసుకోడానికి మంత్రి ప్రయత్నిస్తున్నారని పలువురు సభ్యులు విమర్శించారు.

ప్రత్యేక కమిషనులు త్రైపాక్షికాలుగా ఉండాలనీ, కార్మికులు, యజమానులూ, ప్రభుత్వం అనే మూడుపక్షాల ప్రాతినిధ్యం లేని కమిషనులు శుద్ధదండుగ అని కె. పి. త్రిపాఠి (కాం) విమర్శించారు.

నత్తెనపల్లిలో యువ రచయితల సమ్మేళనం

నత్

బొంబైలోని బ్రెజిల్ ప్రతినిధి బర్తరఫ్

భారతప్రభుత్వ తీవ్ర అధిక్షేపణ

న్యూఢిల్లీ, మే 8: బొంబయిలో బ్రెజిల్ గౌరవప్రతినిధిగా వున్న హెరెదియాను బర్తరఫ్ చేస్తూ బ్రెజిల్ ప్రభుత్వంచేసిన ప్రకటనకు భారత ప్రభుత్వం తీవ్ర అక్షేపణ తెలిపినట్లు తెలిసింది. హెరెదియా పోర్చుగీసు స్థావరాలు భారతదేశంలో చేరిపోవాలని కోరేవారికి సుద్దతు చేస్తున్నారనీ, అది కూడదనీ ముందు బ్రెజిల్ ప్రభుత్వం తెలపగా హెరెదియా ఆ పదవికి రాజీనామా ఇచ్చారు. బ్రెజిల్ ప్రభుత్వం ఆ రాజీనామాను అంగీకరించిక ఆయనను బర్తరఫ్ చేసింది. ఇట్లా చేసినందుకే భారతప్రభుత్వం ఈ ఆక్షేపణ తెలిపింది. హెరెదియా భారతీయ పౌరుడు కనుక ఆ కార్యకలాపాలలో పాల్గొనేవారికి తోడ్పడటం ఆయన అపరాధం చేసినట్లు కాదని భారత ప్రభుత్వ వాదం.

రేడియో

మంగళవారం మే 11

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 మద్రాస్ (బి) వలె 7-30 మద్రాస్ వలె. 8 ఆంగ్ల వా.

మ॥ 1 మద్రాస్ (ఎ) వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 మద్రాస్ (బి) వలె 2-15 హిందీ పాఠము.

సా॥ 4 గానసుధ 5-30 కంఠంపాటి అక్కాజీరావు, వీణ 6 సంగీత శిక్షణ. 6-15 ప్రాంతీయ వా. 6-25 లలిత గీతము 6-30 గాన కార్యక్రమం. 7 తెలుగు వా. 7-15 గీతావళి, పి. పద్మప్రియ. 7-30 వాద్యబృందము. 7-45 గీతావళి. (ఆర్. బాలసరస్వతి, ఘంటసాల). 8॥ కంఠింపాటి అక్కాజీరావు (వీణ) 8-30 ఎం. వేదకుమారి 9 ఆంగ్ల వా 9 ఆంగ్ల ప్రసంగం 9-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతము. 7 వాద్య సమ్మేళనము. 7-15 తమిళ వా. 7-30 ఎం. ఎస్. సుందరవరదన్, 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 కె. సి. భాగీరథి 1 మహిళామండలి. 1-30 గీతమంజరి. 1-40 హిందీ వా. 1-50 గానమంజరి. 2 తమిళ వా. 2-10 మద్రాస్ (బి) వలె 2-15 హిందీ ప్రసంగం. 2-30 తమిళగీతాలు.

సా॥ 4 మద్రాస్ (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 ఇ. ఆర్. పద్మనాభి భాగవతార్ (వయొలిన్) 6 ఆంగ్ల వా. 6-15 ప్రాంతీయ వా. 6-25 సేలం జి. దేవిగన్ 7 తిరుప్పుగళ్, 7-15 తమిళ వా. 7-30 తమిళ చర్చ. 7-45 తిరుచి వలె 9 ఆంగ్ల వా. 9-15 హిందీపాఠం 9-30 మద్రాస్ (బి) వలె. 10 వాద్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా. 7-15 జానా తిరామలింగనాము. (శ్లోకం) జి. ఎస్. జాలసుబ్రహ్మణ్యం 7-30 మద్రాస్ (ఎ) వలె మ॥ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 మద్రాసు (ఎ) వలె 1-0 పి. ఎస్. వేదాచలం 1-30 ఆంగ్ల వా. 1-40 గీతమంజరి 1-50 తెలుగు వా. 2-0 సారంగి 2-30 మద్రాసు ఎవలె.

సా॥ 4 ఎస్. కృష్ణమూర్తి 4-30 మద్రాసు ఎ వలె. 5-30 మద్రాసు ఎవలె. 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 లలిత గీతము 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగు వా. 7-15 గీతావళి 7-30 పంచవర్ష ప్రణాళిక వ్యవసాయశిక్షణ (ప్రసంగం) 7-45 మద్రాసు ఎవలె 9-15 తమిళ నాటిక 9-30 మనక్కాల్ వరదరాజన్ శివన్ కృతము 10-0 మద్రాసు ఎవలె 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగు వార్తలు. 7-15 పి. కుప్పస్వామి (వయొలిన్) 7-45 అబ్దుల్ హమీద్ ఖాన్ (ఘజల్) 8-0 ఆంగ్లమునివా. 8-15 హిందీవార్తలు. 8-30 తసద్దక్ హుసేన్ ఖయాల్ 8-45 ఘజలే.

మ॥ 12-30 దోస్తో (రి) 12-50 మరాటీ వార్తలు. 1-0 మహిళాసమాజం కిటికీలో స్త్రీ మూర్తి (నాటిక) అని సెట్టి సుబ్బరావు గీతావళి ఎన్. జయలక్ష్మి. 1-45 వాదస్వరం 1-50 తెలుగు వార్తలు.

సా॥ 5-30 ఖయాల్ 5-45 ఘజలే 6-0 మరాటీ కార్యక్రమం 6-30 తలత్ మహమూద్ (రి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7-0 తెలుగు వా. 7-15 గ్రామసీమ పెళ్లిళ్ల పేరయ్య (నాటిక) పెళ్లిపాటలు కె. శారదాంబ 7-45 కన్నడ వా. 8-0 బాలల విద్యాభ్యాసము. (ప్రసంగం.) కె. వేదాంతాచారి 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-20 ఎస్. జయలక్ష్మి గీతావళి 8-30 గీతా సమస్య: సంగీత ప్రశ్నావళి 9-0 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 హిందీనాటిక ఆగ్రా పి. చౌ. 10-0 ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the, Andhra Patrika Press, No 7. Thambu Chetty St, Madras.

కర్నూలులోని 'బి' క్యాంపులో ప్రభుత్వోద్యోగుల గృహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు నీలం సంజీవరెడ్డి, కడప కోటిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, పి. తిమ్మారెడ్డి, సంజీవయ్య గార్లు, లేదితిరులు పాల్గొన్నప్పటి దృశ్యం.

భాషా సమస్యపై బలవంతం కూడదు

పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, మే 7: భాషావిషయం నిర్ణయించేటప్పుడు ప్రజలలో ఎవర్నైనా కేకూడా 'బలవంతపు బ్రాహ్మణార్థం' అనేభావం కలగకుండా జాగ్రత్తపడాలని ప్రధాని నెహ్రూ ఇవ్వాళే జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో అన్నట్లు తెలిసింది.

ఈసమావేశంలో నిన్నా ఇవ్వాళా కూడా భాషా విషయమై చర్చ జరిగింది. అందులో అవినాశలింగం చెట్టి, అగ్నిభోజ్, దాసప్ప, కర్నూల్ జైదీ పాల్గొన్నారట. అవినాశలింగం చెట్టి భాష విషయంలో ప్రజలకు బలవంతం జరుగుతున్నదన్న భావం కలిగితే ప్రతిఘటన వస్తుందనీ, హిందీ, ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించాలిసిందే కాని యితర ప్రాంతీయభాషలుకూడా వృద్ధి పొందాలనీ, ఔత్తరాహులు, దక్షిణదేశ భాషలలో ఏదోఒకటైనా నేర్చుకోవాలని అన్నారట. అగ్నిభోజ్ సంస్కృతం దేవభాషఅనీ, తాము భూమిమీద చరించే మానవులనీ, భాష ప్రజలకు చెందినవి వుండాలనీ అన్నారట. దాసప్ప హిందీ ప్రజల భాషగా వుండాలంటే అందులో సంస్కృతపు మాటలూ, పర్షియన్ మాటలూ ఏవీ మరీఎక్కువగా వుండరాదన్నారట. మన దేశంలోని వివిధ భాషలలో, అందరూ సమంగా వుపయోగించుకోవటానికి వచ్చే ప్రయోగాలు అనేకం వున్నాయని కూడా చెప్పారట. జైదీ హిందీ భాషను పరిపాలనా భాషగా చేయటానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్న కార్యక్రమాన్ని బలపరిచారట.

నెహ్రూ చర్చకు జవాబుగా హిందీ వహింప వలసినది రెండు మాత్రలని మదనవరాదనీ, ఒకటి జాతీయ భాషలవలెనే సాంస్కృతికంగా ప్రక్రమాభివృద్ధి చెందుతూ రెండవది దేశంలో యావన్మంది మధ్యంగా నేర్చుకొని, వాడటానికి వీలుగా వుండే దేశ భాషగా పెంపొందట మనీ అన్నారట. వేదాలలోని సంస్కృతము, మూల పర్షియన్ అయిన పహ్లవీ ఒకదాని కొకటి చాలా దగ్గరగా వుంటాయనీ, పారిభాషిక పదాలను ఎంచుకోవటంలో వాటి రూపానికేకాక, అవి స్ఫురింప చేసే భావానికి కూడా ప్రాధాన్య మివ్వాలనీ కూడా అన్నారట. కాంగ్రెస్ కారణవర్గం ఈ విషయమై కిందటి సారి చేసిన తీర్మానం జేశంలో అన్ని వర్గాల వారిని సంతృప్తి పరిచిందని కూడా నెహ్రూ అన్నారట.

చైనాకు సమితిలో సభ్యత్వం

జెనీవాసభలో ఉద్ఘాటన

జెనీవా, మే 7: ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం ఇచ్చి తీరాలని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఒక ప్రకటనలో ఉద్ఘాటించారు.

చైనా సమితి స్థాపకుల్లో ఒకటనీ, భద్రతామండలి శాశ్వత సభ్యుల్లో ఒకటనీ, చైనా ప్రజలు కోరుకున్న కొత్త ప్రభుత్వానికి ఆ స్థానం ఇవ్వాలనీ ఆయన ఉద్ఘాటించారు. తన వాదాన్ని సమర్థించటానికి ఆయన కొలంబో సమావేశపు విజ్ఞప్తిని కూడా ఉదహరించారు.

"కాంగ్రెస్‌లో ద్వితీయశ్రేణి నాయకత్వానికి యువకులను తయారుచేయాలి"

పటమటలో రాజకీయపాఠశాలకు ప్రారంభోత్సవంచేస్తూ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక విలేఖరి)

పటమట (విజయవాడ), మే 7: "కాంగ్రెసు వ్యతిరేకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని అరికట్టి అట్టి దుష్ప్రచారంలోని బండారాన్ని బయటపెట్టాలి. ప్రజల కష్టాల నివారణకు ప్రభుత్వం ఏమిచేస్తున్నదో ప్రజలకు తెలియజెప్పి ప్రజలు ప్రభుత్వాన్ని బలపరచే విధంగా చేయవలసిన బాధ్యత కాంగ్రెసు సంఘంపైన వున్నది. ఇందులకు సుశిక్షితులైన కాంగ్రెసు కార్యకర్తలు అవసరం. వివిధ విషయాలను సమగ్రంగా తెలుసుకొని ప్రజలలో ప్రచారం చెయ్యగల యువకులను తయారుచేయడమే రాజకీయ పాఠశాలల ముఖ్యోద్దేశ్యం," అని ఈ రోజు ఇక్కడ పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘంవారిచే నిర్వహింపబడుతున్న రాజకీయ పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తు ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పారు.

ఈ విషయంలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారి కృషిని ప్రశంశిస్తూ, యిది ఆదర్శంగా మిగతా వారుకూడా కృషిచెయ్యాలని వారు విజ్ఞప్తిచేశారు.

శ్రీ గోపాలరెడ్డిగారికి శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, చేపాల బుచ్చిరామశ్రేష్ఠి, విశ్వేశ్వరరావు, అక్కినేని భాస్కరరావు, యు. సి. యూసిక సాహెబ్, తదితరులు స్వాగతమిచ్చారు.

ఈ పాఠశాలలో 10 దినములు జరుగుతుంది. శ్రీ మైనేని రామకోటయ్య గారు దీనికి ప్రిన్సిపాలు.

శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ పటమటలో రాజకీయ చైతన్యం చాలా ఎక్కువనిచెపుతూ, గతంలో యిక్కడ గ్రంథాలయ మహాసభలు జరిగినవని, అది ప్రజల సంస్కృతికి, సాహిత్యాభివృద్ధికి దోహదమిస్తుందని వారు చెప్పారు. పశ్చిమ కృష్ణాజిల్లా ప్రాముఖ్యతనుగూర్చి చెపుతూ ఎంతో కాలంగా, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు ఇక్కడే తమ ముఖ్యస్థానములను యేర్పాటుచేసుకొని పనిచేస్తున్నవని చెప్పారు.

పశ్చిమకృష్ణాజిల్లా సమస్యాపూర్వకప్రాంతం అని చెపుతూ, దీనికి ఉత్సాహపూరితమైన నాయకత్వం - ప్రజా సమస్యలను పరిష్కరించుటకు పూనుకొనే నాయకత్వం-అవసరమని చెప్పారు. ఇదివరలో త్యాగాలుచేశాం కాని యిప్పుడు త్యాగాలుచేయటానికి అవసరంలేదు. ప్రజలశ్రేయస్సుకు కృషి చెయ్యాలి.

ప్రభుత్వాన్ని కూలదోయడానికి పూనుకోవడం ఎవరికి న్యాయంగాదు. గవర్నరుపాలన కావాలని కోరడం సమంజసంగాదు. కొన్ని లోపాలున్నప్పటికి ప్రజాప్రతినిధుల పాలన కావాలి. మన రాజ్యాంగంమీద, మన జాతీయజండాపైన, అసలు ప్రజాస్వామ్యంమీద నమ్మకంలేని కొంగ్రెసు ప్రతిపక్షాలు రాజ్యాంగంలో నమ్మకమున్నట్లు ప్రమాణం తీసుకున్నప్పటికి వారు ప్రభుత్వాన్ని కూలదోయడానికి కృషిచేస్తుంటారు.

కొత్త ఒక వింత, పాత ఒక కోత అని సామెత, ఈ ప్రాంతంలో కొత్త కొత్త ఉద్యమాలు అతి త్వరితంగా ప్రచారంలోకివచ్చి అంతేలోనే అంతరించిపోతున్నవి. గత ఎన్నికలలో కాంగ్రెసుకు పరాజయం కల్గింది. అటుపోటు అనేవి సముద్రానికి అసలు ప్రకృతికి సహజంగా వున్నయ్యి. అలాగే రాజకీయ పార్టీలకుగూడ అలా మిట్టపల్లాలు లేకపోతే అందంలేదు. గత ఎన్నికలలో గూడ కాంగ్రెసు గెలిచివుంటే మన అహం భావానికి అంతువుండేదిగాదు. మనకున్న పరిమితిని తెలుసుకొనుటకు ఇది ఒక అవకాశం యిచ్చింది" అని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

కాంగ్రెసుకు ద్వితీయ శ్రేణినాయకత్వంలేదు అని అంటున్నారు. నిజమే అందుకనే యువజనులను, విద్యార్థులను యిప్పటినుండి తయారుచెయ్యాలి. కాంగ్రెసు వ్యతిరేకశక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని అరికట్టుటకుగా నుతగిన ప్రచారంచెయ్యాలి. ప్రభుత్వం తలపెట్టి కొనసాగిస్తున్న వివిధ ప్రణాళికలను ప్రజలకు తెలియజెప్పడం అవసరం. ఈ పథకాల అమలులో ప్రభుత్వం అనేక కష్టములను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఆయా వివరాలను ప్రజలకు తెలియజెప్పి ప్రభుత్వంతో సహకరించునట్లు చెయ్యాలి." అని వారు చెప్పారు.

గత రెండు సంవత్సరాలుగా, కాంగ్రెసు కొంచెం మందంగా వున్నది. మన తప్పులను మనం సమీక్షచేసుకొనడంలో లజ్జపడవలసిన అవసరంలేదు. మనతప్పులను సమీక్షచేసుకొని సరిదిద్దుకొని, ఇతోధిక ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచెయ్యాలి"అని వారు ఉద్బోధించారు.

శ్రీ మైనేని రామకోటయ్యగారు, శ్రీ కాకాని వెంకటరత్నంగారు గూడ ప్రసంగించారు.

ఫర్షియాకు అమెరికా ఆర్థిక సహాయం

టెహరాన్, మే 8: అమెరికా ప్రభుత్వం ఫర్షియా ప్రభుత్వానికి సహాయంగా చాలా మిలియన్లడాలర్లు మంజూరు చేసిందని తెలిసింది. చమురు సమస్య పరిష్కారమయే లోగా ఫర్షియా ఆర్థిక వ్యవస్థను సుస్థిర పరచేటందుకు ఈ సహాయం మంజూరు చేయబడింది. ఈ మొత్తం 5 నుంచి 10 మిలియన్ డాలర్ వరకూ వుండవచ్చినని ఫర్షియా జాతీయ బాంక్ ప్రకటించింది.

మదరాసు, మే 9: గుంటూరుజిల్లా పొన్నూరు మేజరు పంచాయితీయందు మే 15 నుండి 17 వరకు మూడు రోజులు జరిగే భావనారాయణస్వామి ఉత్సవం సందర్భమున అంగళ్లకు తిదితిర సంస్థలకు మదరాసు అంగళ్ళ సిబ్బంది చట్టము 7 (1) 11 (1) 13 (1) సెక్షనుల వర్తింపు నిమహాయిస్తూ ఆంధ్ర కార్మిక కమిషనరు ఉత్తరువు చేసియున్నారు.



మద్రాసు-కలకత్తా గ్రాండు ట్రంకు రోడ్ మీద చింపావతి వద్దనుండి నిర్మించిన వంతెన.

ఉభయ బెంగాల్ రాష్ట్రాలసాత్తు

డాక్టర్ ఖరే సలహా

హైదరాబాదు, మే 8: "పశ్చిమ పాకిస్తాన్‌తోకన్నా, పశ్చిమ బెంగాలుతో సహకరిస్తూ, కలిసికట్టుగా ఉండటం తూర్పు పాకిస్తాన్‌కు మంచిది" అని డాక్టరు ఎస్. బి. ఖరే ఇవాళ ఇక్కడ పత్రికాప్రతినిధులకు తెలియజేశారు.

యుద్ధం ఏదైనా సంభవిస్తే, పశ్చిమ పాకిస్తాన్‌కు తూర్పు పాకిస్థాన్‌ను రక్షించుకోవటం కష్టమవుతుందనీ, సాంస్కృతికంగా, ఆర్థికంగా తూర్పు పాకిస్థాన్ పశ్చిమబెంగాల్‌కు సన్నిహితంగా ఉన్నదనీ పేర్కొన్నారు.

ఈ సందర్భంలో బ్రిటన్‌తోకన్నా అమెరికాతోకానడాకూడగల సన్నిహితత్వాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, ఇటీవల తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ఉభయ బెంగాలులమధ్య సమరసభావాన్ని కోరుతూ చేసిన ప్రకటనలపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. అయితే, శ్రీ హక్ ఆలక్ష్యాన్ని సాధించగలరా అనే అనుమానాన్ని వ్యక్తపరిచారు.

బేమరతుగా ప్రేంచివారు ఇండియాలోని తమ స్థావరాలనుంచి వైదొలగాలనీ, వారితో సంప్రదింపులు జరపవలసిన పనేలేదనీ, అధికారమార్పుకుగాను కొంత వ్యవధి ఇవ్వచ్చునీ ఖరే స్పష్టీకరించారు.

అమెరికా కొత్తపార్టీ

షికాగో, మే 7: యుద్ధం నివారించడానికి జరిగే యుద్ధాలలో పాల్గొంటామంటూ అమెరికన్ కాంగ్రెసుఅనుమతి లేకుండానే, అమెరికన్ యువకులను యుద్ధాలకు పంపించడాన్ని తీవ్రంగా ప్రతిఘటించే నిమిత్తంఇక్కడ "ఫర్ అమెరికా" (అమెరికా కోసం) అనే ఒక రాజకీయ పార్టీఏర్పడింది.

ఇక్కడి రాజకీయ వేత్తలూ వ్యాపారవేత్తలు కలసి దీనిని స్థాపించారు.

ఈ పార్టీ వచ్చేఎన్నికలలో పాల్గొంటుందట.

కేంద్రవేతనాల సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, మే 8: అక్టోబరు 2 వ తేదీలోగా, కేంద్రవేతన నిర్ణయసంఘంవారి సిఫారసులను అమలుచేయకపోతే, ప్రత్యేక చర్యలకు పూనుకుంటామని, ఆలిండియా రైల్వే మినిస్టీరియల్ సిబ్బంది సంఘంవారు నేడు జరిగిన సంఘవార్షిక సమావేశంలో తీర్మానించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి చౌదరి బ్రహ్మ పేర్కాష్ ఈ సమావేశం ప్రారంభించారు.

ఈ సమావేశానికివచ్చిన ప్రతినిధులంతా, ఇంతకుముందే, అధ్యక్షులు లంక సుందరంగారి వాయకత్వాన ఊరేగింపు జరిపారు. సుందరంగారు, అధ్యక్షుపదవినుంచి రిటైరుకాబోతున్నారు.

ఈ యన స్థానానికి, వచ్చే ఏడాది అధ్యక్షురాలుగా పార్లమెంటు సభ్యురాలు తారకేశ్వరీ సిన్హా ఎన్నుకొనబడింది. శ్రీమతి ఆర్. సి. యదాహ జనరల్ సెక్రటరీగా ఎన్నుకొనబడింది.

బ్రిటన్‌లోని సోవియట్ ఉద్యోగుల గూఢచారత్వం

లండన్, మే 8: ఇక్కడ సోవియట్ రాయబారి కార్యాలయంలో సైనిక ఉద్యోగులుగా వుంటున్న ఇద్దరు గూఢచారత్వం జరిపినట్లు తెలియవచ్చిందనీ కనుక వారిద్దరినీ 10 రోజులలో ఇక్కడి నుంచి పంపివేయ వలసిందనీ బ్రిటిష్ అధికారులు రష్యా రాయబారికి తెలియచేశారు.

ఇంజినీరింగ్ పరీక్షఫలితాలు

వాల్తేరు, మే 6: ఆంధ్ర విశ్వవిద్యాలయం 1954 మార్చి-ఏప్రిల్‌లో జరిపిన ఈ క్రింది పరీక్షలలో నెగ్గిన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

బి. ఇ. డిగ్రీ

పార్టు 1.

సివిల్ ఇంజినీరింగ్

పూర్తి పరీక్షలో నెగ్గినవారు: 260 టు 64 66 టు 70 72 74 75 76 80 82 83 88 టు 91 95 96 97 99 300 01 03 టు 09 13 15 టు 17.

లెక్కలలో నెగ్గినవారు: 279 86.

మెటీరియల్సు స్ట్రెంథు, స్ట్రక్చర్సు థీరీలో నెగ్గినవారు: 279.

హైడ్రాలిక్సు-1 లో నెగ్గినవారు: 273 79 86.

జియాలజీ-1 లో నెగ్గినవారు: 278 79 86:

సివిల్ ఇంజినీరింగ్-1-లో నెగ్గినవారు: 273 79 86.

సివిల్ ఇంజినీరింగ్-11 లో నెగ్గినవారు: 273 79 86.

సర్వేయింగ్ లో నెగ్గినవారు: 273 86.

డిజైన్, డ్రాయింగ్ లో నెగ్గినవారు. 273 79.

ఎస్టిమేటింగ్, క్వాంటిటీ సర్వేయింగ్, స్పెసిఫికేషన్లలో నెగ్గినవారు: 273 79 86.

271, 78, 84, 92, 98, 302, 12 రిజిస్టర్ నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రచురించబడతాయి.

మెకానికల్ ఇంజినీరింగ్

పూర్తి పరీక్షలో నెగ్గినవారు: 320, 21, 22, 24, 25, 27 టు 32, 34, 36 38 40 43 44 46 47 48 50.

లెక్కలలో నెగ్గినవారు: 333 39.

మెటీరియల్సు స్ట్రెంత్, స్ట్రక్చర్సు థీరీలో నెగ్గినవారు: 326 29.

హైడ్రాలిక్సులో నెగ్గినవారు. 326 33 39.

హీట్ ఇంజన్సులో నెగ్గినవారు 339 మాత్రమే.

మెషిన్సుథీరీలో నెగ్గినవారు: 326 33 39.

ఫౌండ్రీస్, గాస్ ప్లాంట్సు, బాయిలర్సులో నెగ్గినవారు: 326 33.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీలో నెగ్గినవారు. 326 33 39.

మెషిన్, డ్రాయింగ్, డిజైన్‌లలో నెగ్గినవారు: 326 33 39 52 53.

వర్క్‌షాప్‌లో నెగ్గినవారు: 326, 33, 39.

335, 45 నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రచురించబడుతాయి.

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్

పూర్తి పరీక్షలో నెగ్గినవారు: 358 టు 60 62 64 టు 68.

357 నెంబరు విద్యార్థి లెక్కలలో వినా అన్నింటిలో నెగ్గాడు.

363 నెంబరు ఫలితం తర్వాత ప్రచురించబడుతుంది.

పార్టు-2

సివిల్ ఇంజినీరింగ్

మొదటితరగతి. (ఆనర్సుతో) 374 77 80 91 93 408 14.

మొదటి తరగతి. 370 71 75 78 83 84 92 94 96 98 400 5 9 టు 13 15.

రెండవ తరగతి: 372 79 81 82 85 87 టు 90 95 402 టు 4 7.

401 నెంబరు విద్యార్థి స్ట్రక్చర్సు 2-లో వినా అన్నింటిలో నెగ్గాడు.

373 86 99 నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రచురించబడుతాయి. 397 నెంబరువిద్యార్థి ఫలితం రద్దుచేస్తూ ఒక ఏడాదిపాటు ఏ పరీక్షకు కూర్చోరాదని 'డిబార్' చేశారు.

మెకానికల్ ఇంజినీరింగ్

మొదటి తరగతి (ఆనర్సుతో): 421 25 28 36.

మొదటి తరగతి. 418 24 29 30 32 34.

రెండవ తరగతి: 417 22 27 33 37 39.

హీట్ ఇంజన్సు-2-లో నెగ్గినారు: 420 35.

హైడ్రాలిక్ మెషినరీలో నెగ్గినవారు. 420 26 35 38.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ2లో నెగ్గినవారు: 420 26 35 38 41.

వర్క్‌షాప్ ప్రాక్టీస్, మెషిన్ టూల్సులో నెగ్గినవారు: 420 26 35 38.

మెషిన్సు థీరీలో నెగ్గినవారు: 426 38.

ఇంజినీరింగ్ ఎకనామిక్సులో నెగ్గినవారు: 420 26 35 38

డిజైన్, డ్రాయింగ్ 2-లో నెగ్గినవారు: 420 26 35 38.

వర్క్‌షాప్ 2-లో నెగ్గినవారు. 420 26 35 38.

419 31 నెంబర్ల విద్యార్థుల ఫలితాలు తర్వాత ప్రచురించబడుతాయి.

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్

మొదటి తరగతి (ఆనర్సుతో): 450 52

మొదటి తరగతి: 442 45 49 51 54 56 టు 60

రెండవ తరగతి. 443 46 47 53 55

461 నెంబరు విద్యార్థి ఎలెక్ట్రికల్ డ్రాయింగ్-2-లో వినా అన్నింటిలో నెగ్గాడు.

441, 48 నెంబర్ల విద్యార్థులు ఫలితాలు తర్వాత ప్రచురించబడుతాయి.

క్రీడారంగం

హైద్రాబాదు డబుల్స్ బాడ్మింటన్

పిచ్చయ్యజట్టు గెలుపు

హైదరాబాద్, మే 8 నేటి ఉదయం యిక్కడ ఆలిండియా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లలో గెలిచిన పిచ్చయ్యజట్టు సభ్యులిద్దరు నేటి సాయంత్రం డబుల్స్ ఛాంపియన్‌షిప్‌లలో కూడా గెలిచారు. ఆంధ్ర ప్రతినిధులైన పిచ్చయ్య, కరీంలు హైదరాబాదు ప్రతినిధులయిన అహమద్ హుసేన్, దస్తగీర్‌లను ఓడించారు. (29-19, 25-29, 29-16.)

మాజీ కార్మికమంత్రి వల్లూరి బసవరాజు గారు విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

ఆసియా క్రీడోత్సవాలు

మనిలా, మే 8: నేడిక్కడ ద్వితీయ ఆసియా క్రీడోత్సవాలలో ఫొగోజా ఫుట్ బాల్ చాంపియన్ షిప్‌నూ, ఫిలిప్పీన్స్ బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్‌ను, దక్షిణకొరియా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌నూ, జపాన్ ఈత చాంపియన్‌షిప్‌నూ, ఫిలిప్పీన్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌నూ సాధించినవి.

హెవీవెయిట్ తరగతి వెయిట్ లిఫ్టింగ్‌లో బర్మా ప్రతినిధి మాంగ్ ల్విన్ మొత్తం 710 పౌన్లను మాత్రమే ఎత్తి (220,210,280) మొదటివాడుగా వచ్చాడు.

నేడు ఇంగ్లండ్‌లో పాక్ క్రికెట్ జట్టు పర్యటన ప్రారంభమయింది. వూస్టర్ షైర్‌లో మొదలు పెట్టి 8 రోజుల ఆటలో తొలినాటి 8 వికెట్లు నష్టానికి 374 పరుగులు చేసింది అలీ ముర్దీన్ 142, మష్రూస్ అహమద్ 11 పరుగులు చేశారు. హనీఫ్ మహమ్మద్ 29 పరుగులు చేశాడు.

అగ్నేయాసియా రాజ్యాల రక్షణ

అన్యదేశ సైనికసహాయం కూడదని రేగ్మీ

న్యూఢిల్లీ, మే 8: అగ్నేయాసియా రక్షణకు ఆ ప్రాంతదేశాలే, ఇతర దేశాల సైనిక సహాయం లేకుండా, బాధ్యతవహించి పనిచేసుకోవాలనీ, అట్టిరీతిపై వాటి స్వాతంత్ర్యాన్ని కాపాడి, శాంతి అభ్యుదయాలకు తోడ్పడుతుందనీ నేపాల్ విదేశాంగ మంత్రి రేగ్మీ అన్నారు. అంటే నేపాల్, ఇండియా, సిలోన్, ఇండోనీషియా, బర్మా, తాయిలాండ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ కలిసి ఒక రక్షణ వ్యవస్థ ఏర్పాటుచేసుకోవాలని అభిప్రాయమున్నారు. పాకిస్తాన్ అమెరికా సైనికసహాయం తీసుకోవటంవల్ల ప్రపంచ మురాలలో ఒకదానిపక్షాన చేరినట్లయినదనీ, ఈ పరిస్థితి మిగతా అగ్నేయాసియా ప్రాంతానికి చాలా చిక్కుగావున్నదనీకూడా ఆయన అన్నారు.

నేపాలుకు భారతదేశంతో బాయరాని సంబంధంవున్నదనీ, అందుచేత ఈ రెండుదేశాలు ఒకేవిధమైన విదేశాంగవిధానాలను అనుసరించాలనీ అంటూ అగ్నేయాసియా ప్రాంతవిషయాల చర్చకు జరిగే సంప్రతింపులకు నేపాలునుకూడా ఆహ్వానిస్తే బాగుంటుందన్నారు. కొలంబోలో ఇటీవల జరిగిన ఆసియా ప్రధానుల సమావేశానికి తమను ఆహ్వానించనందుకు విచారం లేదనీ అయినా ఇండోచైనా విషయంలో వారు చేసిన నిర్ణయాలను సమర్థిస్తున్నామన్నారు.



COAL

ఇంజనీర్లకు, కంట్రాక్టర్లకు

"స్టీల్‌బొగ్గు" టన్ను 1-కి రు. 9-4-0 చొప్పున మీకు చాలా చౌకగా వచ్చుచున్నప్పుడు, ఇటికెలు, సున్నపురాళ్లు అవసరమేయుటకు యెందుకు స్టీమ్‌బొగ్గు వాడెదరు.

మెహర్ మాన్‌జిల్
రెడ్ హిల్సు,
హైదరాబాదు(డక్కన్)

సెక్రటరీలు,
సింగరేణి కోలియరీస్
కంపెనీ, లిమిటెడ్.

COAL

రావల్‌గాన్
గ్లూకోజు, మంచిపాలు, చక్కెర వీటితో తయారై, చేతితో తాకబడక, యంత్రంతో ప్యాకింగ్ కాబడినవి.
"రావల్‌గాన్" మిఠాయిలూ, టాఫీలూ గత పది సంవత్సరములుగా ప్రసిద్ధి చెందినవి.
ఉచిత బహుమతుల కే